నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
శుక్రవారం | మార్చి 15, 2024 | www.navatelangana.com

వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-వేములపల్లి



మండలంలోని రావులపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు గురువారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భూక్యా లక్ష్మణ్ నాయక్, ఇంపాక్ట్ ఫౌండేషన్ బాధ్యులు పిన్నం రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత పౌరులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్మోహన్, వినోద్ కుమార్, అమరేందర్ రెడ్డి, మైనం కృష్ణయ్య, చైతన్యలత, గుడిపాటి కోటయ్య, బాబు నాయక్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చెత్త బుట్టలు పంపిణీ

నవతెలంగాణ-చిట్యాలటౌన్



మున్సిపాలిటీ కేంద్రం ఒకటో వార్డు శివనేనిగూడెంలో స్వచ్ఛ సర్వేక్షన్‌లో బాగంగా తడి, పొడి చెత్తబుట్టలను మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి గురువారం పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తను తడి ,పొడి చెత్తబుట్టలో వేర్వేరుగా వేసి పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరేందర్ , కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య గల, కోనేటి కృష్ణ, రెముడాల లింగస్వామి, నాయకులు ఎల్ల మల్లేష్, సిలివెరు శేఖర్, నూతి సైదులు, దేవనక పెద్దలు గోంద్ర మహేందర్ రెడ్డి, ఎడ్ల మహాలింగం, మల్లెబోయిన మల్లేష్, రుద్రవరం సహదేవులు, గంగపురం లింగస్వామి, రుద్రవరం స్వామి, రామచంద్రం, దాదే ఉపేందర్‌రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి, రామలింగం పాల్గొన్నారు.

కనీస మద్దతు ధర చట్టం చేయాలి

- రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి
- సీఐటీయూ, రైతు సంఘం, వ్యకాస ఆధ్వర్యంలో సుభాష్ విగ్రహం వద్ద నిరసన



నల్లగొండటౌన్...

నవతెలంగాణ- నల్లగొండ టౌన్

రైతాంగానికి కనీసం మద్దతు ధర చట్టం పార్లమెంట్లో ఆమోదించాలని, డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్ రెడ్డి నాగిరెడ్డి, సీఐటీయూజిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు గురువారం పట్టణకేంద్రంలోని సుభాష్ విగ్రహం వద్ద సీఐటీయూ, రైతు సంఘం, వ్యకాస ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని రైతులు ఏడాది కాలం ఢిల్లీ నగరంలో ధర్నాలు చేసిన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను వెనక్కి తీసుకుంటామని హామీనిచ్చిందన్నారు. రైతు, కార్మిక, వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా వాటిని అణచివేయడానికి కుట్రలు చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండా శ్రీశైలం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు కుంభం కృష్ణారెడ్డి, పుచ్చకాయల నర్సిరెడ్డి, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మన్నెం బిక్షం, సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, అద్దంకి నరసింహ, పోలె సత్యనారాయణ, సలివొజు సైదాచారి, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి , బొల్లు రవీందర్ గడ్డం రాములు ,మేకల రవీందర్ రెడ్డి, సల్లోజు విష్ణుమూర్తి, గడ్డం వెంకన్న, నకరికంటి జానయ్య, దండెంపల్లి యాదయ్య, రామకృష్ణారెడ్డి,చెరుపల్లి శివమ్మ, లోకసాని జాన్ రెడ్డి,తెలకలపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ

మిర్యాలగూడ : రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు గురువారం పట్టణకేంద్రంలో రైతు సంఘం,సీఐటీయూ, వివిధ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని అప్పట్లో రైతుల పెద్ద ఎత్తున ఆందోళన చేశారని గుర్తు చేశారు. రైతులకు కనీస మద్దతు చేయాలని, రుణమాఫీ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి రామ్మూర్తి, వినోద్ నాయక్, పాల్వాయి రామ్ రెడ్డి, గోవింద్ రెడ్డి, చౌగాని వెంకన్న, రామకృష్ణ, చుండూరు శ్రీను, బ్రహ్మాచారి పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారుల పాత్ర కీలకం

- చెక్ పోస్ట్‌ల్లో సిబ్బందిని ఏర్పాటు చేయాలి
- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులది కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలో నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన అంశాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పార్లమెంటు ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. అన్ని విషయాలపై నోడల్ టీములకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని శిక్షణ నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ ను ఆదేశించారు. మొదటి ర్యాండమైజేషన్ తర్వాత పిఓ, ఏపీఓలకు సైతం శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సామాగ్రికి సంబంధించి ఎప్పటికప్పుడు రాష్ట్రస్థాయి నోడల్ అధికారులతో సంప్రదింపులు చేస్తూ ఎన్నికల సామాగ్రిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. అంతర్రాష్ట్ర సరిహద్దులలో, జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ లలో సిబ్బంది ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, అదనపు ఎస్పీ రాములు నాయక్, డీఎఫ్ఓ రాజశేఖర్, డీఆర్ఓ రాజ్యలక్ష్మి, డీపీఓ మురళి, డీఐఓ గణపతిరావు, జెడ్పీసీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ వర్గ రహిత సమాజ నిర్మాణం కోసం కృషి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవి, తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్



దోపిడీ వర్గ రహిత సమాజ నిర్మాణం కోసం కారల్ మార్క్స్ కృషి చేశాడని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవి, తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు, గురువారం స్థానిక నర్ర రాఘవరెడ్డి స్మారక భవనంలో కారల్ మార్క్స్ 141 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అధ్యక్షతన స్టడీ సర్కిల్ నిర్వహించారు. కేంద్రంలోని బీజేపీప్రభుత్వం రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తోందన్నారు. మతతత్వాన్ని రెచ్చగొట్టి దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టి ప్రజా వ్యతిరేక విధానాల అనుసరిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, బొజ్జా చిన్న వెంకులు పెంజర్ల సైదులు, జిట్ట సరోజ, మండల కార్యదర్శులు వంటేపాక వెంకటేశ్వర్లు, లూర్దు మరయ్య నాయకులు శశికళ, లక్ష్మి, స్వరూప, మర్రివెంకటయ్య కృష్ణ, సుధీర్, రాజు, లింగయ్య పాల్గొన్నారు.

ప్రపంచ విప్లవోద్యమాలకు మార్గదర్శకుడు లెనిన్

- బండా శ్రీశైలం,చిన్నపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-మర్రిగూడ



ప్రపంచ విప్లవ ఉద్యమాలకు మార్గదర్శకులు లెనిన్ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని భారత్ గార్డెన్స్ లో ఆ పార్టీ మునుగోడు నియోజకవర్గ స్థాయి స్టడీ సర్కిల్‌లో లెనినిజం పునాదులు' అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రపంచంలో దోపిడి పీడన అసమానతలు లేని శ్రామిక వర్గ రాజ్యాన్ని నిర్మించడంలో లెనిన్ గొప్ప పాత్ర నిర్వహించారన్నారు. దేశంలో అధికారంలో బీజేపీప్రభుత్వం రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేసి మతతత్వాన్ని రెచ్చగొట్టి దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టి ప్రజా వ్యతిరేక విధానాల అనుసరిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శులు ఏర్పుల యాదయ్య,మిర్యాల భగత్,మొగుదాల వెంకటేశం,వివిధ మండలాల నాయకులు సాగర్ల మల్లేష్, బాష్పాక మూతిలింగం,జేరిపోతుల ధనంజయ్, యాసరాని శ్రీను, వేముల లింగస్వామి,కొమ్ము లక్ష్మయ్య, కొట్టం యాదయ్య,చిట్టిమల్ల లింగయ్యతదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-మునుగోడు



పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరానికి రూ.15వేలు ఇచ్చి ఆదుకోవాలని సీపీఐ(ఎం), మండల కార్యదర్శి మిర్యాల భరత్ , రైతు సంఘం జిల్లా నాయకులు సాగర్ల మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . గురువారం మండల కేంద్రానికి చెందిన రైతు రేవెల్లి యాదయ్యవరిచేనును వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఏడాది వరి పంట సాగు చేసిన రైతులు వరి పొలాలకు అవసరమైన సాగునీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. తక్షణమే ప్రభుత్వం నష్టపోయిన పంటలను గుర్తించి రైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు యాసరాణి శ్రీను, యాదయ్య, వేముల లింగస్వామి, శివర్ల వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల్లో 6గురు విద్యార్థులు గైర్హాజరు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బుధవారం జరిగిన కెమిస్ట్రీ , కామర్స్ పరీక్షల్లో ఆరుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 126 మంది విద్యార్థులకు గాను 123 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎండి ఇస్మాయిల్ పేర్కొన్నారు అదేవిధంగా మండల పరిధిలోని చిన్న నారాయణపురం బాలికల గురుకుల కళాశాలలో 138 మంది విద్యార్థులకుగాను 135 మంది విద్యార్థులు హాజరయ్యారు ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ టి .రమ పేర్కొన్నారు.

శివాజి నాయక్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ -పెద్దవూర

మండలంలోని పొట్టేవాణి తాండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ముడావత్ శివాజీ నాయక్ గత కొద్దీ రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ సన్ రైస్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ విషయాన్ని తెలుసుకొని గురువారం హైదరాబాద్ లోని హాస్పిటల్ ఆయన్ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆయన వెంట మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు జటావత్ రవి నాయక్, శ్రీకర్,రాజశేఖర్, కిషన్, లక్ష్మణ్, రాంకుమార్, విష్ణు ఉన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ- చండూరు

పద్మశాలిలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల పద్మశాలి సంఘం యువకులు గురువారం స్థానిక కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. అనంతరం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావాలని స్థానిక శ్రీ మార్కండేశ్వర దేవాలయంలోప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూలూరు వెంకటేశ్వర్లు, ఏలె శ్రీనివాసులు,తీరందాసు నందు, రావిరాల రాజేంద్రప్రసాద్, గంజి బిక్షం,సంగెపు శ్రీను, సంగెపు భూపతి, సంగెపు శ్రీకాంత్, కర్నాటి సద్గురు, కర్నాటి రామకృష్ణ, చిలుకూరు భాస్కర్, పద్మం పవన్, మేడిపల్లి లక్ష్మణ్, వల్లకాటి వెంకటేశం,వనం రామకృష్ణ , గంజి బిక్షం, సంగెపు మల్లేష్, గజం ఉమేష్,రాపోలు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ -నకిరేకల్

విద్యార్థులు చిన్నతనం నుండి క్రమశిక్షణతో చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. గురువారం గౌతమి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మొదటి వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం విద్యార్థుల నడవడికను పరిశీలిస్తూ వారి అభివృద్ధికి కావలసిన తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల అభివృద్ధి నిర్వహణలో కృషి చేస్తున్న కరస్పాండెంట్ కంభంపాటి బిక్షపతి గౌడ్, డైరెక్టర్ సంధ్య లను అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులకు అత్యంత నాణ్యమైన సీబీఎస్సీ తరహాలో విద్యా విధానంను అవలంబిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగయ్య, పాఠశాల గత యాజమాన్యం జనాల వరలక్ష్మి, బి వెంకటరెడ్డి, దశరథరెడ్డి, మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు జిల్లా కుశలవ పాల్గొన్నారు.

యువకుల సమస్యలపై డీవైఎఫ్ఐ నిరంతరం పోరాటాలు

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్

నవతెలంగాణ- నల్లగొండ టౌన్



దేశంలో యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై డివైఎఫ్ఐ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు. గురువారం పట్టణంలోని పానగల్ ప్రాంతంలో సభ్యత్వ నమోదును ప్రారంభించి మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించకుండా నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక అబద్ధాలు సోషల్ మీడియా ద్వారా ప్రచారంలో దేశం ముందుందన్నారు. ఎన్నికలవేళ యువత సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్, డివైఎఫ్ఐ నాయకులు సోను, శ్రీకాంత్, శివ ,రవి, అంజి, కార్తీక్ ,పవన్ తదితరులు పాల్గొన్నారు.

శివ మృతి పార్టీకి లోటు : మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ- దేవరకొండ



మండలంలోని కొండభీమనపల్లి గ్రామానికి చెందిన మెండే శివ మృతి వాటికి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం ఆ గ్రామంలో శివ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.శివ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట జెడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,మునికుంట్ల వెంకట్ రెడ్డి,రమావత్ రమేష్,కడరీ సైదులు,బొడ్డుపల్లి కృష్ణ,రమావత్ తులిసిరం, వాడిత్య బాలు,దూడ బావోజీ,గుండాల వెంకట్ ఉన్నారు.

రైస్ డీసీఎం డ్రైవర్స్, ఓనర్స్ మధ్య కుదిరిన ఒప్పందం

నవతెలంగాణ-మిర్యాలగూడ

రైస్ డీసీఎం డ్రైవర్స్ ఓనర్స్ మధ్య చర్చలు జరిగాయి. డీసీఎం ఓనర్స్ కం డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ ఒప్పందం చేసుకున్నారు. రైస్ డీసీఎం లోడ్ డ్రైవింగ్ చేసినందుకు గతంలో 450 బత్త ఇస్తుండగా ఇప్పుడు 550 కు బత్తా పెంచి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. రిటర్న్ లోడుతో వస్తే 450 చెల్లించే ఖరారు చేసుకున్నారు. కమిషన్ వంద రూపాయలకు నాలుగు రూపాయలు చొప్పున ఇచ్చే ఖరారు చేసుకున్నారు. ఈ కమిషన్ మిర్యాలగూడ నుండి డెలివరీ పాయింట్ వరకు వెళ్లే కిరాయికి మాత్రమే వర్తిస్తుంది. రిటర్న్‌లోడ్‌కు కమిషన్ లేదు. ఈ ఒప్పందము ఉగాది ఏప్రిల్ 4 తేదీ నుండి ఏప్రిల్ 8, 2026 వరకు వర్తిస్తుందని ఒప్పందం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ సీనియర్ తరపున అధ్యక్షులు జోసెఫ్ నాయకులు వెంకన్న, రవి, రాజేష్, అభినవ్, కొమ్ము భాస్కర్, జాగటి సైదులు, ఓనర్స్ తరపున అధ్యక్షులు నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, ఉప్పల శీను, కామశెట్టి శ్రీను, రేపాల రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన జెడ్పీటీసీ కుటుంబ సభ్యులు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి జెడ్పీటీసీ పసునూరి సరస్వతమ్మ వారి కుమారులు వెంకటేశ్వర రెడ్డి, యుగంధర్ రెడ్డిలు బీఆర్ఎస్ పార్టీని వీడి తమ అనుచరులతో కలిసి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి నివాసం నందు జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా జానారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, మాడుగుల యాదగిరి, బొడ్డుపల్లి శంకర్, వసుకుల కాశయ్య, ఎలిమినేటి సాయి, జనార్ధన్, శంకర్, అందుగుల వెంకటయ్య, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

15 నుండి పశువులకు టీకాలు

నవతెలంగాణ -పెద్దవూర

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ, ఇతరతః నెల 15 నుంచి ఏప్రిల్ 10వతేదీవరకు పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణా టీకాలు వేయనున్నట్లు మండల పశువైద్య అధికారి చంద్రబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గోపాలమిత్రులు సమన్వయంతో రైతులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పిస్తున్నానని తెలిపారు. పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా రైతులు తప్పకుండా టీకాలు వేయించాలని కోరారు.

పుట్టినరోజు వేడుకల్లో జెడ్పీచైర్మెన్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు బోయపల్లి శ్రీనివాస్ మనుమని పుట్టిన రోజు వేడుకల్లో గురువారం నిర్వహించగా జెడ్పీచైర్మెన్ బండ నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై చిన్నారిని. ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి,ఎంపీటీసీ సభ్యులు పుల్లెంల ముత్యాలు,చిన్న నారాయణపురం మాజీ సర్పంచ్ కొత్త నరసింహ యాదవ్, కో ఆప్షన్ మెంబర్ వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళ హత్య

నవతెలంగాణ-దేవరకొండ



పట్టణంలోని ఆర్టీసీ బస్ డిపో పక్కన పద్మాలయ స్టూడియో బిల్డింగ్ పైన గుర్తుతెలియని మహిళ హత్య కలకలం సృష్టించింది. ఈ సంఘటన గురువారం చోటు చేసుకుంది. సీఐ నరసింహులు తెలిపిన వివరాల ప్రకారం.. 38 ఏండ్ల వివాహిత మహిళ ను బుధవారం రాత్రి గొంతు కోసి చంపారు. మృతదేహం వద్ద మద్యం బాటిళ్ల, నీళ్ల బాటిల్ ఉన్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని సిఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

26 నుంచి డిగ్రీ బ్యాక్ లాగ్ పరీక్షలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం పరిధిలో సంవత్సరం వారీగా విద్యను అభ్యసించిన డిగ్రీ విద్యార్థులకు ఈనెల 26 నుంచి డిగ్రీ బ్యాక్ లాగ్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి డా ఉపేందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్షల పూర్తి సమాచారాన్ని విశ్వవిద్యాలయ వెబ్ సైట్ లో పొందుపరిచినట్లు తెలిపారు.

ఒంటరి ప్రయాణికులే వారి టార్గెట్

- లిఫ్టు ఇచ్చి కత్తులతో బెదిరిస్తూ దారి దోపిడీ చేస్తున్న భార్యా, భర్త అరెస్టు
- వివరాలు వెల్లడించిన డీఎస్పీశివరాం రెడ్డి

నవతెలంగాణ- నల్లగొండ టౌన్



ఒంటరి ప్రయాణికులను టార్గెట్ చేస్తూ వారి వాహనంలోనే లిఫ్ట్ ఇస్తూ కత్తులతో బెదిరించి దారి దోపిడీ చేస్తున్న భార్యాభర్తలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్తెనపల్లి పట్టణానికి చెందిన చిమట గోపికృష్ణ తన మొదటి భార్యతో గొడవ పెట్టుకొని ఒంటరిగా ఉంటునాడు. అదే పట్టణానికి చెందిన మహేశ్వరి భర్త చనిపోయి ఇద్దరు పిల్లలతో ఒంటరిగా ఉంటూన్నది. ఇద్దరికీ సుమారు ఒక్క సంవత్సరం క్రితం పరిచయం ఏర్పడి తిరుపతి లో ప్రేమ పెళ్లి చేసుకున్నారు. గోపి కృష్ణ వృత్తిరీత్యా కార్ డ్రైవింగ్ పని చేస్తునాడు, మహేశ్వరి కూలీ పనులు చేస్తూ ఉంటున్నది. ఇద్దరు కలిసి ఒంటరిగా ప్రయాణించే వారిని చూసుకొని వారిని కారులో ఎక్కించుకొని మార్గమధ్యలో నిర్మానుష ప్రాంతంలో కారు అపి తమ వద్ద ఉన్న కత్తులతో బెదిరించి వారి వద్ద ఉన్న బంగారం, డబ్బులను తీసుకుంటున్నారు. ఈ నెల 10 న భాదితుడు దుగ్గి కృష్ణారావు తన స్వస్థలమైన సత్తెనపల్లి మండలంలోని బూగుపడు గ్రామంలో తన బంధువులు చనిపోగా హైదరాబాద్ నుండి బయలుదేరి వెళ్లాడు. తిరిగి అదే రోజు రాత్రి పిడుగురాళ్ల టౌన్ నందు హైదరాబాద్ కు వెళ్లేందుకు బస్సు కోసం ఎదురుచూస్తుండగా అదే సమయంలో గోపి కృష్ణ, మహేశ్వరి ఇద్దరు కిరాయికి తెచ్చుకున్న కారులో ఎక్కించుకున్నారు. నల్గొండ బైపాస్ నుండి కాకుండా నల్గొండ టౌన్ లోనుండి దేవరకొండ రోడ్‌లో వస్తూ కొత్తపల్లి గ్రామ శివారులో గల గంగమ్మ గుడి వద్ద కారు అపారు. ఆయన్ను కత్తులతో భయపెట్టి మెడలో ఉన్న సుమారు 15 గ్రాముల బంగారు చైన్ ను తీసుకున్నారు. భాదితుడిని కారులో నుండి దింపి వెంటనే అక్కడి నుంచి పారిపోయారు. బాధితుడు ఆ రోజు అర్ధరాత్రి కావడం తో భయపడి నేరుగా ఇంటికి వెళ్లి మరుసటి రోజు 12న రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై శివకుమార్ కేసు నమోదు చేసి హెడ్ కానిస్టేబుల్ ఎం.వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ తిరుమలేష్ కు వెంటనే వివరాలు సేకరించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో సిబ్బంది మాడ్గులపల్లి టోల్ గేట్ వద్ద కారు, ఓనర్ వివరాలు, నేరస్థుల వివరాలు తెలుసుకున్నారు. ఈనెల 13న నల్గొండ రూరల్ ఎస్ఐ, సిబ్బంది మర్రిగూడ బై-పాస్ వద్ద వెహికిల్ చెకింగ్ చేస్తుండగా హైదరాబాద్ వైపు వెళ్తుండగా వారిని పట్టుకున్నారు. వారి వద్ద నుండి కారు, 15 గ్రాముల బంగారు చైన్, రెండు కత్తులు, రెండు మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన ఎస్సై, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ లను డీఎస్పీ అభినందించి హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్‌కు రివార్డు అందజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సూర్యాపేట
శుక్రవారం | మార్చి 15. 2024 | www.navatelangana.com

కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-అర్వపల్లి



మండలం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ చేతుల మీదుగా 47 మందికి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 27 లక్షలతో నిర్మించనున్న నూతన అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్, మండల ఎంపీడీవో సందీప్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భైరబోయిన మహా రాజు భైరబోయిన సైదులు, జీడి వీరస్వామి, కృష్ణమూర్తివిజయ్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-తుంగతుర్తి



రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల రెడ్డి జాగృతి సూర్యాపేట జిల్లా కోశాధికారి కుంచాల శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.గురువారం స్థానికంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి గ్రామశాఖ అధ్యక్షులు వడ్లకొండ వెంకట్ రెడ్డి, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, పోగుల శ్రీకాంత్ రెడ్డి,కుంచాల ప్రవీణ్ రెడ్డి, అండెం వెంకట్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, బాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మధురాం రెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దడమే ధ్యేయం

- మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్



పట్టణంలోని రామస్వామి గట్టు వద్ద పేద ప్రజల కోసం నిర్మిస్తున్న మోడల్ కాలనీని రాష్ట్రంలోనే ఆదర్శ కాలనీగా తీర్చి దిద్దుతామని రాష్ట్ర నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం రామస్వామి గట్టు వద్ద మోడల్ కాలనీ నిర్మాణ పునరుద్ధరణ పనుల నిర్వహణ గాను రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌తో కలిసి శంకుస్థాపన, పైలాన్ ఆవిష్కరణ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ తాను గత కాంగ్రెస్ ప్రభుత్వ సమయంలో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉండగా దేవాదాయ శాఖ భూమిని కొనుగోలు చేసి పేద ప్రజల కోసం 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. తన హయంలోనే 75శాతం ఇళ్ల నిర్మాణం జరిగిందని అన్నారు. అనంతరం వచ్చిన తెలంగాణ ప్రభుత్వం తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ గృహ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురి చేశారని ఉత్తంకుమార్ రెడ్డి ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యం రాగానే పట్టుబట్టి ఇండ్ల నిర్మాణానికి తిరిగి చేపట్టినట్లు ఆయన తెలిపారు. పునరుద్ధరణ పనుల నిర్వహణకు రూ. 74 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు పరుగులు పెడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాహుల్ హెగ్డే, మున్సిపల్ చైర్మన్ అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి , తహసీల్దారు మల్లికార్జున్ , ఎరగాని నాగన్న గౌడ్, అరుణ్ కుమార్, గూడెపు శ్రీనివాస్, దొంతగాని శ్రీనివాస్, దొంగరి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు మంజుల, ఎడ్ల విజయ్, అజీజ్ పాషా, సైదా మేస్త్రి, మల్లయ్య, గల్లా వెంకటేశ్వర్లు, తహసీల్దార్ నా గార్జున రెడ్డి ,సిఐ చరమందరాజు, ఎస్సై ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల పరిధిలోని చీదేళ్ళ జెడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకి జ్యామెట్రీ బాక్స్ లు, పెన్నులు, ప్యాడ్లు, ప్లేట్లను ప్రభుత్వ ఉపాధ్యాయులు, టియుటిఎఫ్ రాష్ట్ర సహ ఉపాధ్యాయ అధ్యక్షులు లచ్చిమల్ల వెంకన్న గురువారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులలో మొదటి, రెండవ, మూడవ స్థానాల్లో నిలచిన వారికి బహుమతులను అందజేస్తానని వారు తెలిజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, ఉపాధ్యాయులు జమాలుద్దీన్, రవి, వెంకన్న, నాగరాజు, చింత రాంబాబు, పందుల నాగరాజు, గొబ్బి రమేష్, పోతురాజు నరేందర్, చింత సైదులు, బుసి గోవర్ధన్, వెంకటేష్ పాల్గొన్నారు.

రైతులు పండించిన పంటలకు గ్యారంటీ చట్టం చేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గ్యారంటీ చట్టం అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి, ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరుగుతున్న రైతాంగ ఉద్యమానికి మద్దతుగా గురువారం స్థానిక వాణిజ్య భవన్ సెంటర్లో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని,రైతాంగ ఉద్యమం సందర్భంగా రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరారు. ఢిల్లీలో సంవత్సరానికి కాలానికి పైగా జరిగిన రైతాంగ ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేస్తామని చెప్పి పట్టించుకోవడం లేదన్నారు. దేశ వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడం కోసం దేశ రాజధాని ఢిల్లీలో రైతులు ఉద్యమాలు నిర్వహిస్తుంటే ఉద్యమాన్ని అణిచివేయడం కోసం సైనికులు, పోలీసుల చేత రోడ్లపై మేకులు కొట్టించడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ప్రజా సంఘాల నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకటరెడ్డి, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంటా నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, రైతు సంఘం జిల్లా నాయకులు ఖమ్మం పార్టీ అంతయ్య, బూర వెంకటేశ్వర్లు, ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి జేసోజు మధు, రైతు సంఘం నాయకులు కందాల శంకర్ రెడ్డి,జె.నరసింహారావు, వేల్పుల వెంకన్న, చినపంగి నరసయ్య, కొప్పుల రజిత, కిరాణా అండ్ ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మీనారాయణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు రాంబాబు, రైతు సంఘం జిల్లా నాయకులు నారాయణ వీరారెడ్డి,రెగటి లింగయ్య, గాలి కృష్ణ, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలబోయిన కిరణ్, భరత్, పివైఎల్ నాయకులు దశరథ,రవి,బొల్లి వెంకన్న, నరసింహ,బొడ్డు ముత్తయ్య ప్రజాసంఘాల నాయకులు చిత్రం భద్రమ్మ నల్ల మేకల అంజయ్య ,కోడి ఎల్లయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వినోద్, జిల్లా నాయకులు ఉత్తేజ్ ,సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

16 నుండి పశువులకు టీకాలు

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)



మండలంలోని అన్ని గ్రామాలలో 16 మార్చి నుండి ఏప్రిల్ 14 వరకు నెల రోజులపాటు ఉచిత సామూహిక గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయను న్నట్టు మండల పశువైద్యాధికారి వై.వేణుగో పాల్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పశు వైద్యశాలలు ఉదయం 11 గంటల నుండి రైతులకు అందుబాటులో ఉంటారని అత్యవసర సమయంలో సంబంధిత వైద్య సిబ్బందిని ఫోన్ ద్వారా సంప్రదించవచ్చునని పేర్కొన్నారు.

'గౌడు లకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చిన పార్టీలకే మద్దతు'

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)



గౌడులకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చిన పార్టీలకే మద్దతు ఇవ్వాలని గౌడ జన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎలికట్ట విజయకుమార్ పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని నెమ్మికల్ లో ఆసమితి జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా రాజకీయ పార్టీలు గౌడు లను రాజకీయంగా అణగదొక్కాలని చూస్తున్నాయని, తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా ఒకటి రెండు సీట్లు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నాయని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు జనాభా దామాషా ప్రకారం గౌడ్ లకు సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు కార్యాల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర నాయకులు బిక్కి బుచ్చయ్య గౌడ్ చిత్తలూరి నారాయణ గౌడ్, దంతూరి సోమన్న, బూర సైదులు గౌడ్, వెంకటేష్, కప్పల రామ్మూర్తి ,తాడూరు సైదులు, జలగం మల్లేష్, గునిగంటి బిక్షం, మారగాని మారయ్య, సతీష్ తిరుమలేష్ , లింగయ్య తదితరు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు విడుదల చేయాలి

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ

నవతెలంగాణ-పెన్‌పహాడ్



గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. గురువారం మండల పరిధిలోని చీదెళ్ళ, గాజులమల్కాపురం, ధర్మపురం, నూర్జహాన్ పేట పాఠశాలల్లో మధ్యాన భోజన కార్మికుల సమస్యలను తెలుసుకొని ఆయన మాట్లాడారు. ప్రతీ నెల బిల్లులు రాక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, గత ప్రభుత్వం నెలకు రూ. మూడు వేల వేతనం ఇస్తామని నేటి వరకు అమలు కాకపోవటంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అప్పులు తెచ్చి ముందుగా పెట్టుబడి పెట్టి అప్పులపాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నేటి ప్రభుత్వం తక్షణమే స్పందించి కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, గుడ్డుకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని, వంటగ్యాస్ సబ్సిడీకి ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం నాయకురాలు సరస్వతి, రంగమ్మ, గోవిందమ్మ, ధనమ్మ, నాగమ్మ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

సోమప్ప దేవాలయ హుండీ లెక్కింపు

నవతెలంగాణ-నేరేడుచర్ల



మండలంలోని సోమప్ప దేవాలయ హుండీ లెక్కింపు ప్రక్రియ గురువారం నిర్వహించారు. రూ.1,03,913 హుండీ ద్వారా ఆదాయం రాగా దర్శనం టిక్కెట్లు ద్వారా అభిషేకములు ద్వారా రూ.57,155 ఆదాయం సమకూరింది. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ నల్గొండ నిఖిల్, మేనేజర్ మృత్యుంజయ శాస్త్రి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసమూర్తి, ఆలయ కమిటీ చైర్మెన్ చిత్తనూరు సత్యనారాయణ, వైస్ చైర్మెన్ లోడింగ్ లక్ష్మయ్య, పగిడిమర్రి సోమయ్య, పెండెం సైదులు, మాలోతు బాలామణి సోమవారం గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రవీణ్ మాజీ చైర్మెన్ కృష్ణారావు , రాచకొండ అజయ్, గోవర్ధన్, యూత్ అధ్యక్షుడు రవి ,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జనసేన 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నేరేడుచర్ల



జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో అ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ ప్రస్థానం మొదలై నేటికీ పది సంవత్సరాలు పూర్తి చేసుకుని 11వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయం నందు జనసేన జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి ,స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో జనసేన కూటమి కచ్చితంగా ప్రభుత్వం స్థాపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మరాజు శ్రీను, నాగచారీ, వాసు నాయుడు, అనిల్ నాయుడు, రాకేష్, పవన్ కళ్యాణ్, అంజి, యశ్వంత్ మరియు జన సైనికులు పాల్గొన్నారు.

సీఏఏ ను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలి: సీపీఐ

నవతెలంగాణ-నేరేడుచర్ల

వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఏఏను అమలు చేయకుండా కేరళ ప్రభుత్వం మాదిరిగా కచ్చితంగా వ్యవహరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. గురువారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రజలు సామరస్యంగా కలిసి జీవిస్తున్న ఈ దేశంలో ఇలాంటి చట్టాలు తీసుకురావడం సరికాదని, కేంద్రంలో అధికారం లో ఉన్న కాషాయ బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ, లౌకిక విలువలకు తూట్లు పొడిచే, వినాశక చర్యలకు పూనుకున్నదన్నారు. దేశవ్యాప్తంగా ప్రజల్లో పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చినప్పటికీ, తమిళనాడు కేరళ మాదిరిగా తెలంగాణలో కూడా ఈ చట్టం అమలు కాకుండా చూడవలసిన బాధ్యతను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఆ పార్టీ మండల కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి ,పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి పాలక వీడు మండల కార్యదర్శి ముళ్ళ జానయ్య, వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం ఉన్నారు.

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల పాలాభిషేకం

నవతెలంగాణ-తిరుమలగిరి

రాష్ట్ర ప్రభుత్వం ము న్నూర్ కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీ యమని హర్షం వ్యక్తం చేస్తూ మ ుఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రిమండలికి శాసన సభ్యులకు ధన్యవాదాలు తెలియచేస్తూ తిరుమలగిరి మండల కేంద్రంలో పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో మున్నూర్ కాపు సంక్షేమ సంఘము, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ ,బత్తుల శ్రీనివాస్ మొగుళ్ళ జితేందర్ ,తుంగతుర్తి నియోజకవర్గ కో ఆర్డినేటర్, పసునూరి శ్రీనివాస్ ,మండల నాయకులు వేల్పుల నాగేష్,బర్ల సోమనర్సయ్య లింగాల సురేశ్ ,మెండే భిక్షం, ఎడ్ల రాజేశ్వర్ ,వెంకటేశ్వర్లు, కొమ్ము భాస్కర్ కటుకురి ఉపేందర్,ఆకారపు శేఖర్,తోట అశోక్,సింగరపు స్వామి, యకస్వామి అదేవిధంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిసోజు నరేష్,జమ్మిలాల్ , గుగులోత్ హీరూ, ఎర్ర గొల్ల లింగన్న,పేరాల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రులు ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-తిరుమలగిరి



యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ కురుమల అభివృద్ధిని కాంక్షిస్తూ రాష్ట్ర ము ఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి మండలి యాదవ కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి మంత్రులకు స్థానిక ఎమ్మెల్యే చిత్రపటానికి గురువారం మండల కేంద్రం చౌరస్తాలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం అధ్యక్షులు చిరబోయిన హనుమంతు, కార్యవర్గ సభ్యులు గాదరబోయిన లింగయ్య మరియు పట్టణ యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకె జిల్లా వ్యాప్తంగా రేపటినుండి సాముహిక టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా మూడు లక్షల 85 వేల పద్దెనిమిది పశువులకు నేటి నుంచి ఏప్రిల్ 14 వరకు నెలరోజుల పాటు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని అన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని జిల్లాలో సమర్ధవంతంగా నిర్వహించడానికి పశువైద్య అలాగే పశుసంవర్ధక శాఖ ద్వారా 260 మంది సిబ్బం దితో 63 టీముల ద్వారా సకల ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ టీకా కార్యక్రమాన్ని జిల్లా సమస్త పశుపోషకులు సద్వినియోగం చేసుకొని తమ పశువులు ప్రమాదకరమైన ఈ వ్యాధి భారిన పడకుండా జాగ్రత్తపడాలని జిల్లా కలెక్టర్ యస్ వెంకటరావు సూచించారు.

శ్రామిక వర్గానికి దారి చూపిన అరుణ తార మార్క్స్

నవతెలంగాణ-కోదాడరూరల్

చీకట్లో మగ్గే శ్రామిక వర్గానికి వెలుగు దారి చూపిన అరుణ తార కారల్ మార్క్స్ అని అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి అన్నారు. గురువారం పట్టణంలోని లాల్ బంగ్లాలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కారల్ మార్క్స్ 141వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి వి నరసింహారావు, రైతు కూలి సంఘం నాయకులు అలుగుబెల్లి సత్యనారాయణ రెడ్డి, మైసయ్య, సైదులు, రామారావు, వీరబాబు, సలీం, కాశీం తదితరులు పాల్గొన్నారు.

సమయం వారికి వర్తించదా?

- తీరు మార్చుకొని ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బంది
- రోగుల పడిగాపులు
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

నవతెలంగాణ-చివ్వేంల



మండల కేంద్రంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద రోగులు పడిగాపులు పడి వెనుతిరిగి వెళ్లిపోవడం సర్వసాధారణంగా రోజు జరుగుతూనే ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమయపాలన పాటించడంలేదని వివిధ పత్రికలలో వార్తలు రాయడం సర్వసాధారణంగా మారిపోయింది. నిత్యం ఇలా జరుగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తీరు మార్చుకోకపోవడమే కాక జిల్లా వైద్యాధికారులు చోద్యం చూడడం విశేషం.వార్తలు రాస్తే బడా లీడర్లతో పైరవీలు వెన్నతో పెట్టిన వైద్య గురువారం చివ్వేంల మండల కేంద్రం లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సోమవారం ఉదయం 9:14గంటల సమయం అయినప్పటికి హాస్పిటల్‌లో ఇద్దరు డాక్టర్‌లు సిబ్బంది లేకపోవడంతో అనారోగ్యంతో చూపించుకోవడానికి వచ్చిన వృద్ధురాలు వెనుతిరిగి వెళ్లిపోవడం విశేషం. ఇంత జరుగుతున్న జిల్లా వైద్యాధికారులు స్థానిక సిబ్బందికి వత్తాసు పలకుతూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది సమయానికి విధులకు హాజరు కాలేదంటే.. మండల వ్యాప్తంగా ఉన్న పల్లె దవాఖానల పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పటికైనా జిల్లా వైద్య అధికారులు చివ్వేంల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పట్ల దృష్టి సారించి రోగులకు సరైన సమయంలో వైద్యం అందేలా చూడాలని, సమయానికి విధులకు హాజరు కాని సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

విచారణ చేస్తాం. డిప్యూటీ డీఎంహెచ్ఓ కోటాచలం

చివ్వేంల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని



సందర్శించి విచారణ చేపట్టి బాధ్యుల పైన చర్యలు తీసుకుంటాం. రోగులకు అందుబాటులో ఉండేవిధంగా చూస్తాం.

కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం

నవతెలంగాణ-మిర్యాలగూడ



ముదిరాజులకు కార్పొ రేషన్ ఏర్పాటు చేయడం పట్ల తెలంగాణ ముది రాజ్ మహాసభ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ కోల సైదులు ముదిరాజ్ హర్షం ప్రకటించారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల లోపే ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయటాన్ని యావత్ తెలంగాణ ముదిరాజులు స్వాగతిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహా సభ నియోజకవర్గం అధ్యక్షులు ఆధారపు మురళి ముదిరాజు,బీజేపి నాయకులు బంటు సైదులు , సింగిల్ విండో చైర్మన్ బంటు శ్రీనివాస్, కోల రామస్వామి, లింగంపల్లి శ్రీనివాసు, లింగంపల్లి మట్టయ్య ,కొంక వెంకన్న, వెంకన్న శ్రీనివాసుపాల్గొన్నారు.

వీడ్కోలు సభ

నవతెలంగాణ-చిలుకూరు

మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్‌లో గురువారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల హెచ్ఎం కరుణాకర్ రెడ్డి మాట్లాడారు. విద్యార్థులు సంస్కృత కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆదినారాయణ వెంకటేశ్వర్లు శైలజ నిర్మల ఖలీల్ ఎంపీటీసీ బెల్లంకొండ రమణ నాగయ్య చిలుకూరు పిఎసిఎస్ చైర్మన్ అలస కాని జనార్ధన్ ఎస్ఎంసి చైర్మన్ రఫీ పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-తిరుమలగిరి



మం డలంలోని అనంతారం, తిరుమలగిరిలో పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు గురువారం పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ,కెరియర్ గ్రేడెన్స్, సాఫ్ట్ స్కిల్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మోటివేషనల్ స్పీకర్ గా సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్, మేనేజింగ్ డైరెక్టర్ ఫార్ములా ట్రైనింగ్ కంపెనీ కె.సుందర్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ఆత్మవిశ్వాసంతో విజయం సాధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేముల బాలరాజు , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

వీడ్కోలు సభ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలంలోని వెలిమినేడు గ్రామ జెడ్పీహెచ్ఎస్‌లో పదోతరగతి విద్యార్థులకు గురువారం వీడ్కోలు సబ నిర్వహించారు. నాతి కిరణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులను వెలిమినేడు ఎంపీటీసీ, ఎంపీటీసీల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు దేశ బోయిన స్వరూప- నరసింహ పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, గోలి సాయికిరణ్ ఆరూరి పవన్,కురాకుల బాలు, అంతటి ఆది ప్రకాష్, ఆరూరి ప్రణీత్,శివ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

- మరొక్కరికి గాయాలు

నవతెలంగాణ-మద్దిరాల



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా మరొక్కరికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం సాయంత్రం మండల కేంద్రం సమీపం 365 జాతీయ రహదారి సబ్ స్టేషన్ దగ్గర చోటుచేసుకుంది. ఏఎస్ఐ నాగయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఆత్మ కూరు మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన అనంతరెడ్డి (35)తన మిత్రుడు కిరణ్ తో కలిసి సొంత పని మీద తుంగతుర్తి వెళ్తున్నాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకుల పల్లి మండలం మద్రాస్ తండా గ్రామానికి చెందిన సాయి కుమారు తన మిత్రునితో కలిసి కారులో హైదరాబాదు నుండి తన స్వగృహమైన మద్రాస్ తండాకు వస్తున్నాడు. మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్దకు రాగానే రెండు కార్లు ఎదురుగా ఢీకొన్నాయి. బ్రిజా కారులో ఉన్న అనంతరెడ్డి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. స్విఫ్ట్ డిజైర్ లో ఉన్న వ్యక్తి తీవ్రంగా గాయపడి కారులో ఇరుకుపోయాడు కారులో ఇరువురిని బయట తీయడం కోసం పోలీసులు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. ప్రమాదం జరిగి గంటల తరబడిన అంబులెన్సులు రాకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పరీక్షలంటే ఆందోళన వద్దు

నవతెలంగాణ-హాలియా

పదవ తరగతి విద్యార్థి జీవితంలో తొలిమెట్టని, విద్యార్థులు నిర్భయంగా ఆందోళన లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని మండలంలోని చింతగూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బిరెడ్డి వేమారెడ్డి అన్నారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు కావలసిన పరీక్ష సామగ్రిని పంపిణీ చేసినపాఠశాల పూర్వ విద్యార్థి వట్టి కోటి హరీష్, రెండు నెలల పాటు విద్యార్థులకు అల్పాహారం అందించిన కూరాకుల లింగయ్య లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గడ్డం శ్యాంప్రసాద్, యం. డి. పాషా, పురం వెంకటయ్య, డా. సాగర్ల సత్తయ్య, పేర్ల వెంకటేశ్వర్లు, దూసరి మధు, శ్రీనివాస్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ మావురం ఎంకమ్మ మరణించారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని చెప్పి ఆ కుటుంబానికి మాజీ సర్పంచ్ బట్కీర్ బీరప్ప రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మోత్కుపల్లి మహేందర్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
3
శుక్రవారం | మార్చి 15, 2024 | www.navatelangana.com

మున్సిపాలిటీ యాప్‌పై అవగాహన



నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని 21, 23 వార్డుల్లో అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా, విద్యుత్ సంస్థ వారి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ యాప్‌పై ప్రజలకు అవగాహనా కార్యక్రమం గురువారం నిర్వహించారు. సెప్టిక్ ట్యాంకులను శుభ్రపరచడానికి సంబంధించిన యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెలిపారు. యాప్‌ను ప్రజలందరూ తమ సెల్ ఫోన్లు ద్వారా డౌన్లోడ్ చేసుకొని సమస్యను రిజిస్టర్ చేసుకున్న యెడల అట్టి సమస్యను వెంటనే పరిష్కరించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఉదయగిరి విజయ్ కుమార్, పడిగెల రేణుక ప్రదీప్, ప్రతినిధులు ఓం ప్రకాష్, అవినాష్, టీఎంసీ శ్యామల దోసపాటి శ్రీనివాస్ పోతంశెట్టి సువర్ణ, ఆర్పీలు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

- జిల్లా వ్యవసాయ అధికారి కె.అనురాధ



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

అడుగంటుతున్న భూగర్భ జలాల దృశ్యా రైతులు వరి కి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారిని కే.అనురాధ సూచించారు. గురువారం ఆమె మండలంలోని వావిలపల్లి క్లస్టర్ పరిధిలోని రాధానగర్ తండ,పొర్లగడ్డ తండా,మర్రిబాయి తండాలలో వరి చేల ను పరిశీలించారు.రైతులతో మాట్లాడారు.వరి కి బదులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు.సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వావిలపల్లి జనగాం రైతు వేదికలను పరిశీలించారు. పలు రికార్డులను చూశారు.ఆమె వెంట వ్యవసాయ విస్తరణ అధికారులు నవీన్, అరుణ, మాజీ సర్పంచ్ సోమతో పాటు పలు రైతులు ఉన్నారు.

ప్రతివారమూ పే స్లిప్‌లు ఇవ్వాలి

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ డిమాండ్



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ఎర్రబెండలో ఉపాధి హామీ పని చేస్తున్న కూలీలకు 6 వారాలుగా పే స్లిప్‌లు ఇవ్వకుండా, డబ్బులు ఇవ్వకుండా ఆపడమేంటని, కూలీలకు వారం వారం పేస్లిప్‌లను అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం చౌటుప్పల్ మండల పరిధిలోని జై కేసారం గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కార్మికుల పని ప్రదేశాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పరిశీలన చేసి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడారు. ఆరు వారాల నుండి కార్మికులకు పే స్లిప్‌లు ఇవ్వకుండా, పెండింగ్ బిల్లులు చెల్లించకుండా మండలం ఉన్న ఏపిఓ, టిఎలు ఏమిచేస్తున్నారని ఇప్పటికైనా పే స్లిప్‌లు వారం వారం ఇచ్చి, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 18 సంవత్సరాల క్రితం పనిచేసే కూలీలకు పనిముట్లు ఇవ్వగా ఆ తర్వాత నాటి నుండి నేటి వరకు ఏ ఒక్కరికి కూడా నూతన పనిముట్లు ఇవ్వలేదన్నారు. ఉపాధి హామీ పథకంలో రోజుకు రూ.272 సగటు వేతనం ఇవ్వాలని ఉన్నా కేవలం రూ.100 నుండి రూ.150 దాటడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగదేవి సైదులు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ తెలంగాణ వడ్డర సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బొదాసు వెంకటేష్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ సభ్యులు బోయ యాదయ్య,మానే సాలయ్య, మండల ఉపాధ్యక్షులు పొట్ట వెంకటయ్య,యాట బాలరాజు నాయకులు మాదగోని మారయ్య,ఉపాధి హామీ కార్మికులు తలాటి భాగ్యమ్మ,దొడ్డి రాములమ్మ, తలాటి శోభ, అంతటి ప్రభావతి, మాధగోని అనూష, రుద్రగోని శ్యామల, గంగాదేవి దేవి, కంచర్ల శంకరమ్మ పొట్ట జంగమ్మ, దొడ్డి మమత, తలాటి రేణుక, ఢిల్లీ నర్సిరెడ్డి, గోపాల్, గంగాదేవి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే గ్రామాలభివృద్ధి

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

కాంగ్రెస్ తోనే రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని పిలాయిపల్లి జూలూరు పెద్ద రావులపల్లి ఇంద్రియాల ఆయా గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ ప్రాంతానికి మూసి వాటర్ రావడం వల్ల పంటలు కలుషితమైన నీరు తాగడం వల్ల అనేక వ్యాధులుతో ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూసి ప్రక్షాలన కోసం వెయ్యి కోట్లు మంజూరు చేసిందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ ఎక్కువ స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. భువనగిరి ఎంపీగా గెలిపించుకుంటామన్నారు అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో ఉప్పునూతల వెంకటేశం మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ పాక వెంకటేశం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేశం సామ మధుసూదన్ రెడ్డి కళ్లెం రాఘవరెడ్డి సామ మోహన్ రెడ్డి మరి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

పాడి పశువులకు టీకాలు

నవతెలంగాణ-భువనగిరి

దేశ వ్యాప్తంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో బాగంగా రేపటి నుండి నెల రోజుల పాటు యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని గ్రామాలలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పశువైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుందని జిల్లా పశువైద్యాధికారి డాక్టరు సదానందం ఒక ప్రకటనలో తెలియచేశారు. పశు వైద్య శాఖ సిబ్బంది ప్రతీ మండలంలో 3, 4 బృందాలుగా ఏర్పడి జిల్లాలో ఉన్న లక్షన్నర ఆవు జాతి మరియూ గేదే జాతి పశువులన్నింటికి టీకాలు వేస్తారు. ప్రభుత్వము పూర్తి ఉచితంగా కల్పిస్తున్న ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని పలు వార్డుల్లో గురువారం పట్టణ ప్రగతి నిధులు 15 లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం కవిత, లక్ష్మీనరసింహారెడ్డి ప్రారంభించారు వారి వెంట మున్సిపల్ కమిషనర్ బి శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, వార్డు కౌన్సిలర్లు పురుగుల వెంకన్నకారుపోతుల శిరీష, లెంకల సుజాత, ఎర్రబెల్లి మల్లమ్మ, వనం స్వామి తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు ప్రశాంతంగా రాయాలి: సీఐ



నవతెలంగాణ-రామన్నపేట

పదవ తరగతి విద్యార్థులు ఎలాంటి ఆందోళన లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని స్థానిక సీఐ ఎన్ వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం మండలంలోని సిరిపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడుకోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు కూనూరు ముత్తయ్యలు సమకూర్చిన పరీక్ష సామాగ్రిని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెల్లా కుమారస్వామి, ఎంపీటీసీ బడుగు రమేష్, నాయకులు సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీ నర్సు, మాజీ ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్ రెడ్డి, కూనూరు ముత్తయ్య, అంబటి రవీందర్ రెడ్డి, మాజీ హెడ్మాస్టర్ గోవర్ధనాచారి, బండ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

- మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు తెలిపారు. గురువారం మున్సిపల్ పరిధిలోని తంగడపల్లిలోని ఆరో వార్డులో పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో ఆయన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆలే నాగరాజు, తాడూరి శిరీష పరమేష్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, నాయకులు అంతటి బాలరాజు గౌడ్, పందుల రాజేష్ గౌడ్, రావుల స్వామి, గోషిక నరసింహ, వీసం చంద్రారెడ్డి, బొబ్బిళ్ళ మురళి, గుర్రం పాండురంగం, బాతరాజు యాదయ్య, జానీ బాయ్, వార్డు అధికారి మహేష్ పాల్గొన్నారు.

దేవాలయం, దర్గాలో విద్యార్థుల ప్రార్థనలు



నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు, యాజమాన్యం కలిసి హయగ్రీవ స్వామి దేవాలయంలో మరియు కిసాన్ నగర్ బుర్హనీయ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాబోయే 10వ తరగతి పరీక్షలకు పాఠశాల విద్యార్థులు సంసిద్ధం అయ్యారని వారి హాల్ టికెట్స్ వచ్చిన సందర్భంగా విద్యార్థులలో మోటివేషన్ పెంచడానికి ఈ పూజా కార్యక్రమాలు జరిపినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రఘు అఖిల తెలియజేశారు.

శ్రీనివాస రామానుజన్ హైస్కూల్లో వీడ్కోలు సమావేశం



నవతెలంగాణ-భువనగిరి రూరల్

మండలంలోని వడపర్తి గ్రామంలో శ్రీనివాస రామానుజన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో గురువారం 10వ తరగతి విద్యార్థులకు విడుకోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రిన్సిపల్ బి శ్రీరాములు అధ్యక్షత వహించగా, పాఠశాల డైరెక్టర్లు దొమ్మాటి శ్రీశైలం, పాండాల రాజ్ కుమార్‌లు హాజరై మాట్లాడారు. పదో తరగతి 9వ తరగతి విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

స్కూల్లో వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని జాల గ్రామంలోని సెయింట్ జకార్యస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పదోవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ బిషప్ జాన్ గొల్లపల్లి, డైరెక్టర్ తిమోతీ జాన్ గొల్లపల్లిలు హాజరు అయ్యారు. అనంతరం విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్, పెన్స్, స్కేల్ బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు భగత్ సింగ్, యాకూబ్, బాలచందర్, శ్రీను, కృష్ణబాయి, ఉపేంద్ర, శ్రీనివాసులు రాధిక, సహని, కళ్యాణి, శైలజ, భాగ్యలత, అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.



కన్నుల పండువగా స్వామి వారి కల్యాణం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండల పరిధిలోని ముద్దాపురం గ్రామంలోని శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణం గురువారం కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అంతరెడ్డి, ముద్దాపురం ఎంపీటీసీ సామ రామ్ రెడ్డి పాల్గొన్నారు. కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ సామ నర్సిరెడ్డి, వైస్ చైర్మన్ వాకిటి కొండల్ రెడ్డి, ధర్మకర్తలు పాల్గొని నిర్వహించినారు. అనంతరం భక్తులకు జక్కరాంరెడ్డి అన్నదానం, అలాగే కొడితల అశోక్ అలివేల పులిహోర ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగి రెడ్డి దశరథ రెడ్డి,సామ చంద్ర రెడ్డి,వెంకట నర్సింహ రెడ్డి, వాకిటి చిన్న వెంకట్ రెడ్డి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షునిగా రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-బొమ్మలరామరం

మండలంలోని ప్యారార గ్రామానికి చెందిన చిమ్ముల రవీందర్ రెడ్డి బిజెపి మండల అధ్యక్షుడుగా నియమితులయ్యారు.ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోపాల్ గౌడ్, ముత్యాల హనుమంతు రెడ్డి, భూపాల్ రెడ్డి, ఆరె కుమార్, వట్టిపల్లి గోపాల్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి స్కూల్ ఫీజు చెల్లింపు

నవతెలంగాణ-భువనగిరి



పట్టణంలోని ప్రెసిడెన్సీ ప్రైవేటు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న జెనిగల ప్రదీప్తికి యువ టీం కన్వీనర్ సూదగాని రాజు స్కూల్ ఫీజుకి సంబంధించి రూ.38 వేల చెక్ అందచేసి ఫీజు చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 6 సంవత్సరాలుగా తండ్రి లేని విద్యార్థిని దత్తత తీసుకొని చదివిస్తున్నామన్నారు. యువ టీం ద్వారా ఇప్పటికే వందల మంది పేద విద్యార్థుల కోసం వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ జి వెంకటేశ్వర్లు, యువ టీం సభ్యులు బెల్లంకొండ సురేష్, పచ్చిమట్ల రాజు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన అడిషనల్ కలెక్టర్



నవతెలంగాణ-భువనగిరి రూరల్

జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టర్‌గా నియమితులైన పి బెంషాలోం గురువారం జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగేని వారి చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్‌కు జెండగే అభినందనలు తెలిపారు.

30న రామన్నపేట ఎంపీపీపై అవిశ్వాసం

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట ఎంపీపీ కన్నబోయిన జ్యోతిపై అవిశ్వాసం వ్యక్తం చేస్తూ పదిమంది ఎంపీటీసీలు అవిశ్వాసం తీర్మాణం చౌటుప్పల్ ఆర్డీవోకు అందజేయడంతో చౌటుప్పల్ ఆర్డిఓ జగన్నాథరావు ఈనెల 30న ప్రత్యేక సమావేశం నిర్వహిస్తూ ఎంపిటిసిలకు నోటీసులు జారీ చేశారు. జనవరి 27న మండల ప్రజా పరిషత్ సమావేశం నిర్వహించాల్సి ఉండగా ఎంపీపీ జ్యోతి హైకోర్టును ఆశ్రయించి రిట్ పిటిషన్ దాఖలు చేయగా న్యాయస్థానం మధ్యంతర స్టే ఆర్డర్‌ను మంజూరు చేసింది. తదుపరి ఇరువురి తరుపు న్యాయవాదుల వాదనలు విన్న హైకోర్టు ఎంపిపి వేసిన రిట్ పిటిషన్‌ను మార్చి 12న కొట్టివేసింది. ఈ నెల 30న ఎంపీపీ బలనిరూపణ చేసుకోవాలని మండలంలోని ఎంపిటిసిలకు ఆర్డీవో నోటీసులు అందజేశారు.

సమాజానికి దిక్సూచిగా మహిళలు ఉండాలి

- జెడ్పీటీసీ గోలి ప్రణీత పింగళ్ రెడ్డి



నవతెలంగాణ-బీబీనగర్

మహిళలు సమాజానికి దిక్సూచిగా ఉండాలని బీబీనగర్ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగళ్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని హారిక ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన మహిళా దినోత్సవం వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నేటి సమాజంలో మహిళలు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లోనే కాకుండా రాజకీయం తోపాటు అన్ని రంగాల్లో మహిళలు ముందు వరుసలో ఉండి రాణించాలని అన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యం వారిని శాలువా మేమోంటుతో ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలంలో మంత్రి, ఎమ్మెల్యే పర్యటన

నవ తెలంగాణ-బొమ్మలరామారం

నేడు మండల పరిధిలోని చీకటిమామిడి నుండి వడపర్తి వయా మర్యాల వరకు డబుల్ రోడ్ శంకుస్థాపనకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య రానున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి చంద్రశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

గ్రామాల మధ్య హద్దు రాళ్లను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-వలిగొండ రూరల్



మండల పరిధిలోని వెంకటాపురం మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పరిధిలోని అరూర్, వెంకటాపురం, గంగాపురం సరిహద్దులలో గల ఆయా గ్రామాల భూములను సర్వే నెంబర్ ఆధారంగా సర్వే నిర్వహించాలని అధికారులను కోరారు. అరూర్ 409, గంగాపురం 10,11 సర్వే నెంబరు, అదేవిధంగా వెంకటాపురం116 సర్వే నెంబర్లు గల భూములను వాటి విస్తీర్ణాన్ని కొలిచి గ్రామాల హద్దులు నాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెమ్మయ్య, నరసింహారెడ్డి, లింగయ్య యాదవ్, కొత్త రామచంద్ర, కొత్త వెంకటేశం,జక్కుల కృష్ణ, జాల ఉషయ్య, జక్కుల ప్రభాకర్, చంద్రయ్య,సిమ్మల యాదయ్య, దేశపాక కృష్ణస్వామి, నరసింహ, శీను బిక్షమయ్య, పెంటయ్య స్వామి, లచ్చయ్య, బుచ్చమ్మ, ముత్తమ్మ, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు అయిన నిధులతో నిర్మించిన సిసి రోడ్లను మండలంలోని కొరటికల్, మోదుగుకుంట, పల్లెపాడు, పారుపల్లి, ఉప్పలపాడు, మోదుబావిగూడెం, కాప్రాయిపల్లి, కూరెళ్ళ, లింగరాజుపల్లి, పల్లెర్ల గ్రామాలతో పాటు వలిగొండ మండలంలోని నర్సపురం, దుపెల్లి గ్రామాలలో నిర్మించిన సిసి రోడ్లను ఆయన గురువారం ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ డి ఏ చైర్మన్ మోతే పిచ్చిరెడ్డి ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్త పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మ పాపయ్య ఎంపీడీవో నిరంజన్ వలి ఎంపీటీసీలు బండ హంసమ్మ, మరియాల వెంకటేశ్వర్లు, సోలిపురం మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మాజీ సర్పంచ్ లు మామిడి లలిత మోహన్ రెడ్డి, సబ్బురీరి వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ-రామన్నపేట

నిజమైన ప్రజాపాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి ప్రజలంతా అండగా నిలవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, తహసిల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో యాకుబు నాయక్, ఎంపీటీసీలు మాడూరి జ్యోతి రామచంద్రరావు, పూస బాలమణి బాల నరసింహ, గోగు పద్మ సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు గంగుల వెంకట రాజా రెడ్డి, జింకల ప్రభాకర్, పున్న రమేష్, ఎండి అక్రమ్, రచ్చ లక్ష్మణ్, సాల్వేర్ ప్రవీణ్, బత్తుల నవీన్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ భూములను స్వాధీన పరుచుకోవాలి

నవతెలంగాణ-ఆలేరు టౌన్

మండలంలోని కొలనుపాక గ్రామం సర్వే నెంబర్ 1646, 1647 లో గల 13:38 ఎకరాల భూమిని స్వాధీనపరుచుకోవాలని, తెలంగాణ వక్ఫ్ బోర్డు, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను వెంటనే అమలుపరచాలని కోరుతూ గురువారం వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఆలేరు తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఆలేరు ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి వెంటనే చర్యలు తీసుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాలను అమలు చేసి సమస్యను పరిష్కరించాలని వినతిలో కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జూకంటి పౌలు, వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక జిల్లా కమిటీ సభ్యులు ఎండి ఇబ్రహీం, ఎండి అజ్మత్, ఎండి ఖలీల్, ఎండి ఇమ్రాన్, అహ్మద్ పాషా ,ఎండి సలీం, ఎండి ఉమర్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

లాటరీ పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేసిన కలెక్టర్



నవతెలంగాణ-భువనగిరిరూరల్

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్ బేగంపేట, రామంతపురం స్కూల్స్‌లలో షెడ్యూల్ తెగల విద్యార్థిని, విద్యార్థులకు 2024-25 విద్యా సంవత్సరం ఫస్ట్ క్లాస్ ప్రవేశాలకు సంబంధించి గురువారం కాన్ఫరెన్స్ హలులో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే లాటరీ పద్దతిలో ఎంపిక చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు సంబంధించి బాలురకు 3, బాలికలకు 3 చొప్పున సీట్లు కేటాయించన్నట్లు తెలిపారు. బాలుర నుండి 8 దరఖాస్తులు, బాలికల నుండి 2 దరఖాస్తులు రాగా, ధరవాత్ మహేష్ బాబు, కేతవత్ మణిదీప్ రాథోడ్, భుక్యా రిత్విక్, బాలికలు బానోతు గాయత్రీ, బానోతు హిమవర్షిణి లాటరీ పద్ధతిలో ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎంఏ క్రిష్ణన్, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

'ఉచితం' పరిధిలోకి మరికొన్ని బస్సులు

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో.. మహిళలకు మరో గుడ్ న్యూస్ చెప్పింది రేవంత్ సర్కార్. కొత్తగా ఎలక్ట్రిక్ గ్రీన్ మెట్రో ఎక్స్ ప్రెస్ నాన్ ఏసీ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చింది. మంగళవారం ఎన్టీఆర్ మార్గ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 25 బస్సులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఈ స్కీమ్ ద్వారా మహిళలు ఉచిత ప్రయాణాన్ని మరింత సద్వినియోగం చేసుకోనున్నారు. ఈ సంవత్సరం ఆగస్టు వరకు మరో 500 బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది.ఈ మెట్రో ఎలక్ట్రిక్ బస్సులకూ మహాలక్ష్మి పథకం కింద మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని ప్రభుత్వం తెలిపింది.

పాఠశాలకు కంప్యూటర్లు బహూకరణ



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు గురువారం ఎన్నారై బండారు మయూర్ రెడ్డి రూ.2 లక్షల విలువైన ఐదు కంప్యూటర్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు భార్గవికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు కంప్యూటర్ పై అవగాహన పెంపొందించడం కోసం కంప్యూటర్లను అందజేశామని తెలిపారు. విద్యార్థులు కంప్యూటర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మయూరి రెడ్డికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు భార్గవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు డి ఎల్ రెడ్డి, మూర్తి, ఉపాధ్యాయులు మోటే సత్తయ్య, శ్రీరాములు, నర్సింగరావు, వెంకటేశ్వర్లు, రాజేంద్రప్రసాద్, వెంకటయ్య, నరసింహ, రవికుమార్, యాదయ్య, కిరణ్ కుమార్, రమాదేవి, శ్వేత, మంగమ్మ శ్రీనివాస్, నవీన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

శుక్రవారం | మార్చి 15 , 2024 | www.navatelangana.com

ప్రయాణికులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా చెర్మెన్ డాక్టర్ జి లక్ష్మీ నరసింహ రెడ్డి

నవతెలంగాణ-మోత్కూర్



గురువారం మోత్కూరు ఆర్టీసీ బస్టాండ్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఇండి యన్ రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీనరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్టాండ్ కంట్రోలర్ రజిత రెడ్ క్రాస్ మోత్కూరు మండల శాఖ అధ్యక్షుడు ఓ .సత్యనాథ్, జిల్లా డైరెక్టర్ ఎస్ ఎన్ చారి, మండల ప్రతినిధులు బాలెంల మధు, అనిల్ చేపూరి, ప్రసాద్, ఉయ్యాల అంజయ్య, చేత రాశి అంజయ్య, లంకల వేణు, బద్దం నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

నవతెలంగాణ- డిండి



మండలంలోని కందు కూరు, టి. గౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థులకు గురువారం ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీ గౌరారం మాజీ సర్పంచ్ దొంతినేని నాగేశ్వర రావు, లట్టుపల్లి శేఖర్ రెడ్డి, కోటేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగ గిరీష్ యాదవ్ , వెంకటయ్య ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్క్సిజం ద్వారానే దోపిడీ పీడన లేని సమాజాన్ని సాధించగలం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



మార్క్సిజం ద్వారానే దోపిడీ పీడన లేని సమాజాన్ని సాధించగలమని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కారల్ మార్క్స్ 141 వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. సమాజంలో దోపిడీ ఎదిరించ డానికి,దోపిడీ పై పోరాటం చేయడానికి వర్గ పోరాటాలే ముఖ్యమని చెప్పిన మహా నాయకుడు కారల్ మార్క్స్ అని అన్నారు.సోషలిజం కమ్యూ నిజం భావాలకి 19వ శతాబ్దంలోనే ఆధునిక రూపాన్ని ఇచ్చి తన ఆలోచన విధానాన్ని మార్క్సిజంగా మార్చిన వ్యక్తి, శక్తి కారల్ మార్క్స్ అని కొనియాడారు. కారల్ మార్క్స్ ఆశయ సాధన కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాదగిరిరావు కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకట రెడ్డి,వేల్పుల వెంకన్న,చినపంగి నరసయ్య, నాయకులు రాంబాబు, నల్ల మేకల అంజయ్య, వినోద్, జంగపల్లి సాయికుమార్, ఉత్తేజ్,విజయ్, సాంబయ్య, కోడి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చట్టసభల్లో బీసీ వాటా సాధిద్దాం

- ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మెన్ సాయిని నరేందర్

నవతెలంగాణ-తుంగతుర్తి



సామాజికన్యాయ పోరాట పితామహుడు కామ్రేడ్ మారోజు వీరన్న స్ఫూర్తితో చట్టసభల్లో బీసీలకు వాటా సాధిద్దామని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. చట్టసభల్లో బీసీ వాటా సాధన కోసం ఈనెల ఒకటిన మహబూబ్ నగర్ జిల్లాలో ప్రారంభమైన మహా పాదయాత్ర 170 కిలోమీటర్లు పూర్తి చేసుకొని గురువారం మండలంలోని వెలుగుపల్లి మీదుగా మారోజు వీరన్న జన్మస్థలం కరవిరాల కొత్తగూడెం చేరుకుంది. వీరన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారు మాట్లాడారు. బీసీ సమాజాన్ని చైతన్యపరిచి ఐక్యం చేయడం కోసమే పండుగ సాయన్న ముదిరాజ్ నుండి సర్దార్ సర్వాయి పాపన్న వరకు 400 కిలోమీటర్ల మొదటి దశ పాదయాత్రను చేస్తామన్నారు. ఈ పాదయాత్ర బృందంలో జాక్ వైస్ చైర్మెన్లు పటేల్ వనజ, వెలుగు వనిత,ఏటిగడ్డ అరుణ పటేల్, హిందూ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వరులు, నాయకులు సింగారపు అరుణ, సూరారపు రమారెడ్డి,గడిపె విమల, బాలస్వామి,ఎర్రమల్ల శ్రీను, బుచ్చిబాబు, చెన్న శ్రావణ్ కుమార్, తదితరులు ఉన్నారు. ఈ బృందానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మట్టపెల్లి మల్లేష్ యాదవ్ ఘన స్వాగతం పలికారు. మారోజు పాండు, మారోజు అంజన్న,మారోజు సృజన కుటుంబం భోజనం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పత్తేపురం యాదగిరి, భువనగిరి లింగన్న, వెంకట్ యాదవ్,సర్గం మల్లన్నమల్లేష్ నేత పాల్గొన్నారు.

సీపీఆర్ పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఒక్కరికి సీపీఆర్ పై అవగాహన అవసరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు.గురువారం స్థానిక ఆర్టీసీ డిపో లో వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లు, సిబ్బందికి నిర్వహించిన సీపీఆర్ పై అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీపీఆర్ గురించి తెలిస్తే జీవితంలో లక్ష మందిలో ఒకరినైనా కాపాడవచ్చని ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. ప్రస్తుతం విధి నిర్వహణలో పని ఒత్తిడి కారణంగా ఉద్యోగులలో హృదయానికి రక్తప్రసరణ లేకపోవడం వలన ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. వెన్నెల ఆసుపత్రి జనరల్, ఛాతి వైద్య నిపుణులు నరేష్ మామిడి మాట్లాడుతూ ముందుగా హృదయ సంబంధమైన సమస్య వచ్చినప్పుడు ముందుగా 108 కి కాల్ చేసి ఆ వ్యక్తికి నిమిషానికి 100 సార్లు సిపిఆర్ చేయాలని నుదుటి భాగాన్ని చేత్తో పట్టుకొని 30 సార్లు నోట్లో ఊదడం ద్వారా ఆక్సిజన్ అందించవచ్చని పేర్కొన్నారు. దాంతో కొన్ని నిమిషాల పాటు ఆ వ్యక్తిని కాపాడవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ డి,సురేందర్, వెన్నెల ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ బయ్య దయాకర్ యాదవ్, ఆస్పత్రి సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జోరుగా నాసీరకం ఎలక్ట్రికల్ వస్తువుల వ్యాపారం

నవతెలంగాణ-మునగాల

ఇక్కడ అక్కడ అనేదే లేదు నాసిరకం ఎలక్ట్రికల్స్ మరియు ప్లాస్టిక్ వస్తువుల జీరో వ్యాపారం అన్ని ప్రాంతాల్లో జోరుగా సాగుతోంది. పూర్తి స్థాయిలో అనుమతులు లేకుండానే అమ్మకాలు చేస్తున్నా పట్టించుకునే దిక్కేలేదని పలువురు ఆరోపిస్తున్నారు. నాణ్యత లేని వస్తులను తెచ్చి వినియోగదారులకు అధికధరలకు అంటగడుతు న్నారు. ప్రజల అ వసరాలను ఆసరాగా చేసుకొని అయిన కాడికి దండుకుంటున్నారు. పస్తుత కాలంలో ఎలక్ట్రికల్ వస్తువుల విని యోగం బాగా పెరిగిపోయింది. బ్రాండెడ్ కంపెనీల వస్తువులను విక్రయించ కుండా నాసిరకం పనిముట్లనే యధేచ్ఛగా అమ్ముతున్నట్లు పలువురు ఆరోపిస్తు న్నారు. అ సెంబుల్ ఫ్యాన్స్, కూలర్లు, స్విచ్‌లు, వైర్, బల్బులు, మెయిన్‌లు ఇలా ఒకటేమిటి సమస్త వస్తులకు బిల్లులు ఇవ్వకుండా జీరో విక్రయాలు నిర్వహి స్తున్నారు. ఈ ఏడాది సాగర్ ఆయకట్టు కు నీటి విడుదల లేక పోవడంతో వ్యా పారుల పంట పండింది. నాసిరకం అసంబుల్ మోటార్స్ పైపులను అంట గట్టి సొమ్ము చేసుకున్నారు. ఇంకా పైపు లైన కోసం ఉపయోగించే పివిసి పైపుల విక్రయాలు లారీలకు లారీల లోడ్ లు అమ్మకాలు జరిగాయి. భూమిపై పరిచే చుట్ట పైపులు టన్నుల కొద్ది అమ్మి లా భాలు గడించారు. వాస్తవంగా ఎలక్ట్రికల్ వస్తువుల్లోనే అధిక లాభాలు వుంటాయి. అయితే క్వాలిటీ లేని ఐటమ్స్‌ను మార్కెట్‌లో విచ్చలవిడిగా అమ్మకాలు చేసి వినియోగదారులను ముంచుతు న్నారు. బిల్లులు లేకుండా విక్రయాలు జరిపి జీఎస్టీ చెల్లించకుండా ప్రభుత్వ ఆ దాయానికి గండి కొడుతున్నారు.లక్షలు కోట్ల లో వ్యాపారం చేసి ప్రభుత్వానికి పన్నులు ఎగకొడుతున్నా పట్టించుకునే దిక్కేలేదు.అక్రమ వ్యాపారం చేస్తున్న వారి వైపు సంబంధిత అధికారులు క న్నెత్తైనా చూడటం లేదనే విమర్శలు వి నవస్తున్నాయి. నాసిరకం వస్తువులను విక్రయాలు చేసి జీరో బిజినెస్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు చేసిన అభివృద్ధి శూన్యం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు చేసిన అభివృద్ధి శూన్యమని బీజేపీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని ఆరెగూడెం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దోనూరి వీరారెడ్డి చౌటుప్పల్ మండలాధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్, బత్తుల జంగయ్య గౌడ్ జాల మల్లేష్ యాదవ్ మునగాల తిరుపతిరెడ్డి మహిపాల్ రెడ్డి శివాజీ రెడ్డి, బోయ సంజీవ పాల్గొన్నారు.

'అన్ని స్థానాల్లో శివసేన పోటీ'

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణలో శివసేన ఉద్ధవ్ బాలసాహేబ్ థాకరే పార్టీ 17 పార్లమెంట్ స్థానాలలో పోటీ చేస్తున్నామని శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ తెలిపారు. గురువారం స్థానిక బాబూ జగ్జీవన్ రామ్ చౌరస్తాలో శివసేన పట్టణ నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా పూస శ్రీనివాస్ మాట్లాడారు. దేశంలో 152 స్థానాలలో పోటీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోనాయకులు బసంతి జ్ఞానేశ్వర్, నగేష్,తదితరులు పాల్గొన్నారు.



దైవ చింతనతో మానసిక ప్రశాంతత

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

నవతెలంగాణ- డిండి

దైవచింతనతో మానసిక ప్రశాంతత ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం మండలంలోని దాసరినేమిలిపూర్ గ్రామంలో వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆయన వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, మునికుంట్ల వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింహా రావు, రమావత్ రమేష్, కో-ఆప్షన్ సభ్యులు జంగిర్, నరేందర్ రెడ్డి, రాంరెడ్డి, మహేష్, బొడ్డుపల్లి కృష్ణ, రామావత్ తూలసీరాం, వడ్త్య బాలు, దూడ బావోజీ, గుండాల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




లోన్ సదుపాయాన్ని ఆర్టీసీ సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలి

- డిప్యూటీ రీజినల్ మేనేజర్ ప్రకాష్ బాబు

నవతెలంగాణ-సూర్యాపేట

ఆర్టీసీ సిబ్బంది లోన్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ రీజినల్ మేనేజర్ ప్రకాష్ బాబు అన్నారు. గురువారం ఆర్టీసీ డిపో లో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా లోన్ మేళా లో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ డిపోలో పనిచేసే డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది కి యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో గృహ, గోల్డ్, వ్యక్తిగత, వాహనాలు, ఎడ్యుకేషన్ లోన్లు అతి తక్కువ వడ్డీతో బ్యాంక్ ఖాతాదారులకు రుణాలు అందిస్తామని తెలిపారు. గృహ రుణాలకు 8.35శాతం, బంగారంపై రుణాల లోన్లకు 72 పైసా, వాహనాల లోన్ రుణాలకు 8.90శాతం వడ్డీ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ డి, సురేందర్, రిటైల్ లోన్ పాయింట్ హెడ్ రామలింగేశ్వర రావు, యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ పీవీ, సురేష్ బాబు, బ్యాంకు మేనేజర్స్ , హఫీజ్, ప్రదీప్, లక్ష్మీజి, విజయ్ గవాస్కర్, బ్యాంకు సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.య్.సాంబయ్య కోడి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



పీడిత ప్రజల విముక్తి సిద్ధాంత కర్త కారల్ మార్క్స్

నవతెలంగాణ -ఆలేరు టౌన్

ప్రపంచ పీడిత ప్రజల విముక్తి సిద్ధాంత కర్త కారల్ మార్క్స్ అని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. కార్ల్ మార్క్స్ 141వ వర్ధంతి సందర్భంగా ఆలేరు న్యూడెమో క్రసీ కార్యాలయంలో వర్ధంతి సభను నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు చిరబోయిన రాజయ్య, ఐ.ఎఫ్.టీ.యూ. జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ఇక్కిరి కుమార్, తమ్మడి అంజయ్య, కుర్రి మార్కొండయ్య, గోపాల్ రెడ్డి, తమ్మడి రమేష్, కర్రె స్వామి, చిరబోయిన కొమురయ్య, పొనగాని అరుణ్, రాచకొండ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

నవతెలుగాణ-మఠంపల్లి



కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ వామపక్ష పార్టీలు పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రోజురోజుకు నిర్వీర్యం చేస్తూ చట్టంలో అనేక మార్పులు తీసుకువస్తూ చట్టాన్ని రద్దు చేసేందుకు కుట్రలు చేస్తుందన్నారు. ఉపాధి కూలీలు చేస్తున్న పనిని పర్యవేక్షించేందుకు డ్రోన్ కెమెరాలు ఉపయోగిస్తామని చెప్పడం, సెల్ టవర్ లేని ప్రాంతాల నుండి ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలని చెప్పడం, ఆన్లైన్, ఆధార్ లింకు లాంటి మెలికలు పెట్టడం వల్ల ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్, మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసన బోయిన హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ప్రజా వ్యతిరేకత తప్పదు

- బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్

సంస్థాన్ నారాయణపురం:



అమలకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు ఆరు నెలల్లో ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత తప్పదని బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ నేటికీ ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్, బీఆఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ కుదుర్చుకున్నాయని ఆరోపించారు. ఎంపీగా గెలిపిస్తే రూ.1000 కోట్లతో రాచకొండను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దోనూరు వీరారెడ్డి, దాసరి మల్లేశం దూడల భిక్షం గౌడ్, ఏరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,సురవి రాజు, బచ్చనగోని దేవేందర్, భాస్కర నరసింహ, వీరమల్ల జంగయ్య తంగెళ సత్తయ్య కుకుడాల మహేందర్ రెడ్డి, వంగరి రఘు, బద్దం యాదయ్య ఉన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ పిలుపునిచ్చారు. గురువారం ఆలేరు పట్టణంలో రైల్వే గేటు వద్ద సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు మోడీ దిష్టిబొమ్మను దహనం చేసి, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు, సీపీఐ జిల్లా నాయకులు చెక్క వెంకటేష్, తెలంగాణ రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యదర్శి కెమిడి ఉప్పలయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు చిరబోయిన రాజయ్య, సోమయ్య ఐ.ఎఫ్.టీ.యూ.జిల్లా అధ్యక్షుడు పద్మ సుదర్శన్, నమిలే అంజిబాబు, కల్లెపు అడివయ్య, ఇక్కిరి కుమార్, గ్యాధపాక కిష్టయ్య, మామిడాల బాలమల్లేశ్, తమ్మడి అంజయ్య, పైస రాందాస్, కుర్రి మార్కొండయ్య, చిరబోయిన కొమురయ్య, గొట్టిపాముల రాజు, గోపాల్ రెడ్డి, పంజాల మురళి, తమ్మడి రమేష్, రాచకొండ ఉదయ్, నేరేడు స్వామి, పొనగాని అరుణ్, కర్రె స్వామి, గుజ్జ పాండు పాల్గొన్నారు.

కిడ్నాపర్లంటూ ప్రజలు భయాందోళన

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు చిన్నారులకు చాక్లెట్లు ఆశ చూపి ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించారంటూ మోత్కూర్ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వివరాల్లోకెళితే.. బుధవారం రాత్రి మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని అక్షర స్కూల్ ఏరియాలో గుర్తుతెలియని వ్యక్తులు కారులో వచ్చి చిన్నారులకు చాక్లెట్ ఆశ చూయించి ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించారంటూ అంతలోనే ఒక పెద్దాయన గమనించి ప్రశ్నించగా కారులో పరారయ్యారని పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు.



వారు కిడ్నాపర్లు కాదు: ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి

కిడ్నాపర్ల పట్ల పూర్తిస్థాయి విచారణ చేసిన తర్వాత లిటిల్ ఫ్లవర్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు వారి వీధిలో వెళుతున్న క్రమంలో మహేంద్రకారు రావడం వల్ల దాన్ని చూసి పిల్లలు కిడ్నాప్ చేయడానికే వచ్చారేమోనని ఇంట్లో చెప్పారు. ఆ వాహనానికి సంబంధించిన వివరాలు చూస్తే ఆ వాహన మోత్కూర్‌కు సంబంధించిందని వాళ్ళ కూడా చదువుకునే వాళ్ళు ఉన్నారే తప్ప కిడ్నాపర్లు కాదని తెలిపారు. ఎవరూ భయభ్రాంతులకు గురి కావద్దని సూచించారు.

పట్టణ శివారు విలీన ప్రాంతాల లింకు రోడ్ల నిర్మాణం చేపట్టాలి

- సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కమిషనర్ కు వినతి

నవతెలంగాణ-నల్లగొండ టౌన్



నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో పట్టణ శివారు విలీన ప్రాంతాల లింకు రోడ్ల నిర్మాణ విస్తరణ కోసం టీఎఫ్ఐడీసీ పథకం ద్వారా మంజూరైన రూ.55 కోట్లలో మొదటి ప్రాధాన్యత ఇచ్చి నిధులు మంజూరు చేయాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి ఎండి.సలీం కోరారు. ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ పట్టణ శివారు విలీన ప్రాంతాల్లో 20 ఏండ్ల క్రితం వేసిన లింకురోడ్లు మరమ్మతులు లేక కంకర తేలి కంపచెట్లు పెరిగి ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు జరుగుతున్నాయన్నారు. పట్టణంలో సుమారు 13 లింకు రోడ్ల ను తక్షణమే టీఎఫ్ఐడీసీ పథకం ద్వారా నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నర్సింహ, పట్టణ కమిటీ సభ్యులు దండెంపల్లి సరోజ,పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ సెంటర్ ఒక దగ్గర.. దరఖాస్తు ఫామ్‌లు జీరాక్స్ సెంటర్లో

- ఆధార్ దరఖాస్తు రాస్తే రూ.20
- ఆధార్ కార్డుకు రూ.150

నవతెలంగాణ -చింతపల్లి



మండల కేంద్రంలో (ఆ) ఒక్కటే ఆధార్ సెంటర్ అయినప్పటికీ ఆధార్ కేంద్రం నిర్వాహకులు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. మండలం లో మొత్తం 34 గ్రామపంచాయతీలు ఉండగా సుమారు 40 వేల జనాభా ఉంది. మండలంలో కురుమేడు గేటు మీద ఒకే ఒక్క ఆధార్ సెంటర్ ఉంది. అందులోనే మీ సేవ కేంద్రం ఉంది. ఆధార్ తో ప్రజలకు తప్పని తిప్పలు అవుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఆధార్ దిగని చిన్నపిల్లలకు, ఆధార్ దిగి అప్డేట్ కాని వాళ్లకు, కురువృద్ధులకు, ఫింగర్ ప్రింట్స్ పడని వారికి, బ్యాంక్ ఆధార్ లింక్ చేయడానికి, ఫోన్ నెంబర్ మార్చడానికి, ఫొటో మారడానికి, అడ్రస్ మార్పు కోసం, ఇలా ఎన్నో మార్పులు చేర్పులు చేయవలసిన ఉండగా, ఆధార్ కేంద్రంలో ఆ కేంద్రం నిర్వహికుడు , మీసేవ నిర్వాహకుడు ఒక్కరే ఉన్నందున వినియోగదారులు ఎన్నో ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిరాక్స్ సెంటర్లో ఆధార్ ఫామ్ తీసుకొని, అక్కడే వారితో రాయించుకొని ఆధార్ సెంటర్ కు రావాలని ఆధార్ నిర్వహికుడు తెలపడం చాలా బాధాకరమనివారు వాపోతున్నారు. కురుమేడు గేటు మీద ఒకే ఒక్క ఆధార్ సెంటర్ అయినప్పటికీ దగ్గరలో ఉన్న మాడుగుల మండలంలోని బ్రాహ్మణపల్లి, ఇర్విన్, కొత్తపల్లి, కొలుకులపల్లి, సరికొండ, తండాలు, చింతపల్లి మండలంలోని తేదేడు, వెంకటం పేట, చింతపల్లి మండల కేంద్రం, వింజమూరు, సాయి రెడ్డిగూడెం, కురుమ పల్లి, మాల్, గోడుకొండ్ల, గొల్లపల్లి, తక్కలపల్లి, కురుమేడు, ఉమాపురం, చాకలిసేరిపల్లి, తదితర గ్రామాల నుండి కాకుండా దేవరకొండ నుండి కూడా ప్రజలు వచ్చే ఆధార్ కోసం పడి కాపులు కాస్తున్నామని ప్రతిరోజు 60 టోపీలు మాత్రమే ఇస్తున్నారని, చాలా దూరం నుంచి వచ్చిన వాళ్ళు టోకెన్ దొరకక పోవడంతో బ్లాక్ లో ఒక టోకెన్ కి 500 నుండి 1000 రూపాయలకు ఇస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒకే ఒక్క ఆధార్ సెంటర్ ఉండడంతో , గతంలో ఉన్న మిగతా ఆధార్ సెంటర్లు అత్యధిక రుసుములు వసూలు చేస్తున్నారని, వాటిని బ్లాక్ చేశారు. ఈ ఆధార్ సెంటర్ కూడా బ్లాక్ చేస్తే చాలా ఇబ్బందులకు గురవుతామని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందులోనే మీసేవ సెంటర్ ఉండడంతో మీసేవతో పని ఉన్న, కులం ఆదాయం సర్టిఫికెట్లతో పని ఉన్న ఒక్కరే ఉండడంతో, దాన్ని అదునుగా చేసుకున్నటువంటి జిరాక్స్ సెంటర్ వారిని సంప్రదించి అక్కడ జిరాక్స్ సెంటర్లో దరఖాస్తు లభిస్తాయి అని అక్కడే పూర్తి వివరాలతో దరఖాస్తు వ్రాసుకుని రావాలని వినియోగదారులకు సూచించడంతో దిక్కుతోచని స్థితిలో వినియోగదారులు ఉన్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మీసేవ నిర్వహికులు చేసే ఆగడాలను ఎంతోమంది ప్రజలు ఎన్నో రకాలుగా స్థానిక తహసీల్దార్, కలెక్టర్‌కు విన్నవించిన ప్రజల సమస్యలు గాలికి వదిలేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన టువంటి సంక్షేమ పథకాలు ఆన్లైన్లో అప్లై చేయడానికి వస్తే ఆధార్ దింపుతున్నామని, మీసేవ సర్వర్ బిజీ ఉందని సైట్ క్లోజ్ అయిందని, ఎన్నో రకాలు గా సాకులు చెప్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. రెండు రోజులుగా పీఎం విశ్వకర్మ అప్లై చేయడానికి వెళితే చెప్పుతో కొడతానని బెదిరించినాడని, ఇట్టి విషయంపై తహసీల్దార్ కు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చిన సమస్య పరిష్కారం కాలేదని బాధితుడు వాపోతున్నాడు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి కురుమేడు గ్రామపంచాయతీలో ఆధార్ సెంటర్‌ఏర్పాటు చేయాలని, అత్యధిక వసూలు చేసినటువంటి మీసేవ నిర్వాహకులు పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఆధార్ దిగితే 150 రూపాయలు తీసుకుంటున్నాడు కురుమేటి వెంకటరమణ, కురుమేడు గ్రామం

ఒక్కరికి ఆధార్ దిగితే 150 రూపాయలు తీసుకుంటున్నాడని, టోకెన్ దొరక్కపోతే 300 రూపాయలు తీసుకుంటున్నాడు.అధిక డబ్బులు వసూలు చేస్తున్న మీసేవ నిర్వాహకులు పై చర్యలు తీసుకోవాలి.

విశ్వకర్మ అప్లై చేయమంటే చెప్పుతో కొడ్తానన్నాడు గాదరి జంగయ్య

పీఎం విశ్వకర్మ అప్లై చేయమంటే దురుసుగా మాట్లాడి సైట్ రావడంలేదని , సెంటర్ నుంచి వెళ్లిపోకపోతే చెప్పుతో కొడతానని మీసేవ నిర్వాహకుడు అన్నాడు. మీసేవ ఆధార్ సెంటర్‌లపై తక్షణమే చర్యలు తీసుకోవాలి.

తాసిల్దార్ విజయ్ కుమార్ వివరణ:



ఎంక్వయిరీ చేసి తప్పు చేసినట్లయితే చర్యలు తీసుకుంటామని, అత్యధిక డబ్బులు వసూలు చేస్తే నేరుగా కంప్లేట్ చేయాలని తెలిపారు..

దరఖాస్తుల ఆహ్వానం

భువనగిరి:డీఎస్సీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఎస్సీ అభ్యర్థులకు నల్లగొండలో ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో రెండు నెలల పాటు ఉచిత వసతితో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఇందుకు అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నల్లగొండ జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి ఎలా శ్రీనివాస్ తెలిపారు. నల్లగొండ మరియు యాదాద్రిభువనగిరి జిల్లాలకు సంబంధించి 100 మంది అభ్యర్థులను టిటిసి లేదా బిఇడితో పాటు టెట్‌లో అర్హత సాధించిన వారికి మెరిట్ ఆధారంగా 100 మందిని ఎంపిక చేసి వారికి రెండు నెలల పాటు ఉచిత వసతి తో పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. నల్గొండ, యాదాద్రిభువనగిరి జిల్లాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని శిక్షణ ఏప్రిల్ 3 నుంచి మొదలై జూన్ 2న ముగుస్తుందని తెలిపారు. అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 26వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వెబ్సైట్ http://tss-cstudycircle.co.in లో అప్లై చేసుకోవాల్సిందిగా కోరారు.

అక్రమ రిజిస్ట్రేషన్ లపై విచారణ



నవతెలంగాణ-చండూరు

మున్సిపల్ కేంద్రంలో కొందరు జర్నలిస్టులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఇటీవల జర్నలిస్టులు జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. ఆమె ఆదేశాల మేరకు ఇన్చార్జి డిఎల్పిఓ మహ్మద్ పర్వేజ్ గురువారం మండల పరిషత్ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్లలో అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్లు తెలిపారు. మున్సిపల్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించినట్లు తెలిపారు. ఈ విచారణకు పంచాయతీ కార్యదర్శి హాజరు కాకపోవటంతో సోమవారం మళ్ళీ విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు.



ఆరోగ్య అవగాహనతో పోషకాహార లోపాన్ని జయించాలి

నకిరేకల్:ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై అవగాహనతో పోషకాహార లోపాన్ని జయించే విధంగా సరైన అవగాహన కలిగి ఉండాలని గైనకాలజిస్ట్ డాక్టర్ కే సుష్మ పేర్కొన్నారు. గురువారం మండలంలోని నోముల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కౌమారము- మార్పులు- తీసుకోవలసిన జాగ్రత్తలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌమార దశలో బాలికలు తగిన పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల భవిష్యత్తులో ఆరోగ్యపరమైన ఇబ్బందులు తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. సుందరి, ఉపాధ్యాయులు ఎం. కవిత, టీ. జ్యోతి, పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం



- శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తుందని, మరో 15 ఏండ్లు అధికారంలో ఉంటుందని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. గురువారం పట్టణంలోని రామస్వామి గట్టు వద్ద ఇండ్ల నిర్మాణ పునరుద్ధరణ పనుల శంకుస్థాపనలో ఆయన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాల్గొని అనంతరం జరిగిన సభలో ప్రసంగించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన అనంతరం ఇచ్చిన హామీ ప్రకారం అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు ఇవ్వటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికే పేద ప్రజలకు ప్రభుత్వం హామీలను అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హుజూర్నగర్ నియోజకవర్గంలో కోదాడ నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. పేదలకు ఇండ్ల స్థలాలు ఇండ్ల నిర్మాణానికి రూ. 5 లక్షల రూపాయలు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. 6గ్యారెంటీలను నూరు శాతం అమలు చేస్తామని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేద ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలిపారు. వాగ్దానాల అమలులో తమ ప్రభుత్వాన్ని శంకించరాదని ఆయన అన్నారు. స్థానికంగా ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసి పేదలకు ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్ర గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదల సొంతింటి కల నిజం చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం పకడ్బందీగా ముందుకు వెళుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ తో పాటు రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలను స్థానిక నాయకులు శాలువాలు, మెమెంటోలతో సన్మానించారు. .

బెట్టె తండా లిఫ్ట్ పథకాన్ని ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు

పాలకీడు : మండల పరిధిలోని బెట్టే తండా గ్రామంలో 33.83 కోట్లతో నిర్మించనున్న , ఎత్తిపోతల పథకాన్ని గురువారం తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, రాష్ట్ర మంత్రులు నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న పాలకీడు మండలంలో సాగరు ఆయకట్టు చివరి ప్రాంత రైతుల కష్టాలు తీర్చడానికి ఈ లిఫ్టును ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నట్లు, మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ఈ గ్రామం తో పాటు హనుమయ్య గూడెం, కోమటికుంట, పార్వతాండ గ్రామాల రైతుల 2041 ఎకరాలకు మూసీనది నుంచి నీటిసౌకర్యం లభించనుందన్నారు. మారుమూల ప్రాంతమైన గిరిజన తండాకు రాష్ట్ర మంత్రుల బృందం రావడం పట్ల కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకత్వం హర్షం వ్యక్తం చేస్తూ, ఘన స్వాగతం పలికారు. లిఫ్టును మంజూరు చేయడం పట్ల ఈ ప్రాంత రైతాంగం తరపున, స్థానిక నాయకులు మోతిలాల్ నాయక్, ఎంపీపీ గోపాల్, పార్టీ మండల అధ్యక్షుడు



సుబ్బారావు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని, ఇందిరమ్మ ఇండ్లను ఈ నాలుగు గ్రామాల్లో అవసరం మేరకు పూర్తిగా ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సూర్యాపేట జిల్లా పరిషత్ చైర్మన్ దీపిక యుగంధర్, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గుట్ట ఈవో పై బదిలీ వేటు



- నూతన ఈఓ గా అడిషనల్ కలెక్టర్ భాస్కర్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహ దేవస్థానం ఈవో పై బదిలీ వేటుపడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో జరిగిన పొరపాటులతో ఉప ముఖ్యమంత్రికి అవమానం జరిగిందని ప్రతిపక్షాలు ఆరోపించాయి. అందులో భాగంగానే ఈఓ నిర్లక్ష్యంతోనే సంఘటన జరిగిందని దేవదాయశాఖ ఆయనపై బదిలీ వేటు వేసింది. నూతన ఈవోగాఅడిషినల్ కలెక్టర్ భాస్కర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

యాదగిరిగుట్టను అన్ని రంగాలోన్లూ అభివృద్ధి చేస్తాం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



నరసింహ స్వామి కొలువైన యాదాద్రి గుట్టను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. గురువారం రోడ్డు విస్తరణలో భాగంగా షాపులు కోల్పోయిన వారికి నూతనంగా నిర్మించిన వాణిజ్య సముదాయంలో షాపులను ఆయన ప్రారంభించారు. నరసింహస్వామి ఆశీస్సులతో వాణిజ్య సముదాయంలో వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. దశలవారీగా యాదగిరిగుట్టను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు .లబ్దిదారులకు కేటాయించిన అన్ని షాపులను త్వరలోనే వారికి అందజేస్తమన్నారు.. ఈ కార్యక్రమంలో వైడిడిఏ ఈ వెంకటేశ్వర్ రెడ్డి ,ఎంపీపీ చీర శ్రీశైలం ,మున్సిపల్ చైర్మెన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్ ,వర్తక సంఘం అధ్యక్షులు గుండ్లపల్లి భరత్ గౌడ్ ,మున్సిపల్ కౌన్సిలర్లు ము ఖ్యర్ల మల్లేష్ తాళ్లపల్లి నాగరాజు ,బుడిద సురేందర్ వర్తకసంఘం సలహాదారులు ముడుంబై గిరి , నల్ల వెంకటరెడ్డి ఆకుల రవి నాయకులు భాను ప్రకాష్ కొండూరు నరసింహ,మిట్ట రామచందర్ ,గుండ్లపల్లి వంశీ ,గోర్ల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

వటపత్ర సాయిగా యాదగిరిగుట్ట



- హంస వాహనంపై ఊరేగిన నరసింహుడు
- వైభవంగా సాగుతున్న బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి బ్రహ్మోత్సవాల లో భాగంగా గురువారం నిత్యఆరాధనల అనంతరం ఉదయం 9 గంటలకు స్వామివారిని వటపత్ర సాయిగాలంకరించి ఆలయ ప్రధాన అర్చకులు అర్చక బృందం ఆలయ మాడ వీధుల్లో ఊరేగించారు. లివటపత్ర సాయి అలంకార సేవ ప్రత్యేకత భగవానుడు తన దివ్యమైన చేష్టలను ఈ లోకంలో దర్శింపజేసిన తీరు ఎంతో ఆశ్చర్యకరమైనదని,తపస్ నిష్ట లోని మహావిష్ణువు జగత్ సృష్టిని సంకల్పించి తపం



ఆచరించగా అమోఘమైన అతని దేహం నుండి శ్వేత బిందువులు ధారగా ప్రవహించి సాగరంగా రూపు దాల్చినది. అంతటి శ్రీమహావిష్ణుత బస్సును చాలించి తన సంకల్పం చేతనే ఒక పటపత్రమును సృష్టించి జగత్ పరిమాణానికి అనేక రెట్లు పెద్దదిగా ఉన్న వటపత్రము జలరాశిపై తెలియాలా మహావిష్ణువు ఆ వటపత్రంపై పవళించాడు. ఆ విధంగా వటపత్రంపై పవళించుటతో మహావిష్ణువు వటపత్ర సాయిగా కీర్తించబడినని అర్చకులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం లక్ష్మీనరసింహ స్వామిని హంసవాన సేవలో అలంకరించి ఆలయ తిరుమాడ వీధుల్లో ఊరేగించారు ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త బి నరసింహమూర్తి ఈఓ ఎం రామకృష్ణారావు డీఈవో భాస్కర్ శర్మ ఏఈఓ లో గజ్వేల్ రఘు ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

ఇన్విజిలేషన్ డ్యూటీ నుంచి ఎస్జీటీలను మినహాయించాలి

- టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో డీఈఓకి వినతి

నవతెలంగాణ-నల్గొండటౌన్

ప్రస్తుతం జరగబోయే పదవతరగతి పరీక్షలలో ఇన్విజిలేషన్ డ్యూటీలలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు వేయవద్దని టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు అన్నారు. ఆ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతికి వినతిపత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మాదిరిగానే నాన్ లాంగ్వేజెస్ పరీక్షలకు లాంగ్వేజ్ ఉపాధ్యాయులను లాంగ్వేజ్ పరీక్షల సమయంలో నాన్ లాంగ్వేజ్ ఉపాధ్యాయులను ఎస్ఎస్సి పరీక్షల ఇన్విజిలేషన్ డ్యూటీలు వేయాలని కోరారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఇంటర్మీడియట్ డ్యూటీలు, ఎస్ఎస్సి ఇన్విజిలేషన్ డ్యూటీలు వేయడం వల్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం చివరలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పరీక్షలకు సన్నద్ధం చేయాల్సిన అవసరం ఉన్నదని ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.

'పెండింగ్ బిల్లులు ఇచ్చేవరకు సర్వే నిర్వహించేది లేదు'

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



గత రెండు సంవత్సరాల క్రితం నిర్వహించిన లెప్రసీ సర్వేకు సంబంధించిన పెండింగ్ బిల్లులు ఇచ్చేంతవరకు లెప్రసీ సర్వే నిర్వహించమని సీఐటీయూ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని రాములబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేశ్ కు తెలంగాణ రాష్ట్ర ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆశ వర్కర్ల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నిర్వహించిన లెప్రసీ సర్వే కు సంబంధించిన బిల్లులు ఇంతవరకు అతిగతి లేవని మళ్లీ లెప్రసీ సర్వేఉదయం 6 గంటలకే చేయమని చెప్పడం ఆశా వర్కర్ల శ్రమను దోపిడికి గురి చేయడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు ఏర్పుల భారతి, ఊట్కూరి సైదమ్మ గీత, వెంకటమ్మ పుష్ప, సింగపంగా పెంటమ్మ, రేణుక, విజయ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలో కొనసాగుతున్న సమ్మె

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

టెండర్‌ను మార్చి, జీతాలను పెంచి ఇవ్వాలని కోరుతూ నల్లగొండ మెడికల్ కళాశాల లో పనిచేసే శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది చేస్తున్న సమ్మె గురువారం కూడా కొనసాగింది. రాష్ట్రంలోని ఇతర జిల్లాలలో ఉన్న మెడికల్ కళాశాలల అన్నింటిలో, అదేవిధంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి శానిటేషన్, సెక్యూరిటీ టెండర్‌ను మార్చి, సిబ్బంది జీతాలు రూ.15600 పెంచి ఇస్తున్న మాకు మాత్రం నేటి వరకు కేవలం 6000 రూపాయలను మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. పెరిగిన ధరలతో, కుటుంబం గడవడం కష్టంగా ఉందని ఆవేదన చెందారు. ఇప్పటికైనా టెండర్ ను మార్చి వేతనాలు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో శ్రీను, రాజు, మధు, మురళి, జమీర్, జానయ్య లక్ష్మి అండాలు, కరుణ, విజయ, లలిత, పాల్గొన్నారు.

మోడీతోనే దేశాభివృద్ధి

- రాహుల్ ప్రధాని కాదు... రాష్ట్రంలో గ్యారంటీలు అమలు కావు
- భువనగిరి బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్

నవతెలంగాణ-చండూరు

భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ తోనే దేశ అభివృద్ధి జరుగుతుందని భువనగిరి బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు.లోకసభ ఎన్నికల దృష్ట్యా గురువారం చండూరులో ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు.దేశంలో ఊపెనల మోడీకి అభిమానులు ఉన్నారని అన్నారు.ఈ సారి కూడా కేంద్రంలో ఢిల్లీలో మోడీ భువనగిరిలో తన గెలుపు తధ్యం అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఎంపీ



లుగా పనిచేసిన కోమటిరెడ్డి బ్రదర్స్ ఇక్కడ చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు తెలుసునన్నారు. .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి,బీజేపీ మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు,పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం, నియోజక వర్గ కన్వీనర్ దూడల బిక్షం,జిల్లా నాయకులు కోమటి వీరేశం,జనార్దన్ రెడ్డి నాగార్జున పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో రైతు మృతి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

విద్యుద్ఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ..మండల పరిధిలోని నారా యణగూడెం గ్రామానికి చెందిన రైతు నారాయణ లింగారెడ్డి(55) వ్యవసాయ పనుల నిమిత్తం తమ పొలం వద్ద గల ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లాడు. విద్యుత్ వైర్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు.

ఉచిత శిక్షణ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

డీఎస్సీ పరీక్షల కు సిద్ధమవుతున్న ఎస్సీ అభ్యర్థులకు నల్లగొండలోని ఎస్సీ స్టడీసర్కిల్ ఆధ్వర్యంలో రెండు నెలల పాటు ఉచిత వసతితో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని నల్లగొండ జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి ఎల్‌శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలకు సంబంధించి 100 మంది అభ్యర్థులను టిటిసి లేదా బి ఇడి తో పాటు టెట్ లో అర్హత సాధించిన వారికి మెరిట్ ఆధారంగా 100 మందిని ఎంపిక చేసి వారికి రెండు నెలల పాటు ఉచిత వసతి తో పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కావున అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 26 వ తేదీలోగ tsscstudycircle.co.in నందు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. శిక్షణ ఏప్రిల్ 3 నుండి మొదలై జూన్ 02 న ముగుస్తుందని తెలిపారు. ఇతర వివరాల కోసం 8465035932 9603167257,9010895239 ను సంప్రదించాలని తెలిపారు.

ఉపాధి పని ప్రదేశంలో టెంట్, మంచినీటి సౌకర్యం కల్పించాలి

దేవరకొండ: మండలంలో జిల్లెపల్లి గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు పనిప్రదేశంలో మంచినీటి, టెంట్ సౌకర్యం కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కంబాలపల్లి ఆనంద్ కోరారు. గురువారం పనిదేశాన్ని సందర్శించి ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఎర్రటి ఎండలో ఎంత పని చేసినా, ఎంత దూరం పోయి పని చేసిన డబ్బులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు .200 రోజులు పని కల్పించాలని , రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్ర మంలో రాములమ్మ, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.